జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 16 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 69 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:39 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

**అప్పడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం**
**విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ**

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి

మిగతా1 2లో..

## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

**ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం**
**బిహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు**

పాట్నా,మే15(ప్రజాజ్యోతి): దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో

మిగతా 2లో..

# రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు?

**ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?**

- రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానంపై అన్న ఉత్కంఠ



న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువు లోగా బిల్లులు ఆమోదించాల్సిందేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది.

మిగతా 12లో..



## అపూర్వ స్వాగతానికి అబ్బురపడిన

# అందగత్తెలు

ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న

# భూదాన్ పోచంపల్లి

**ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు**
**25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు .. రాట్నం ఒడికి మురిసిపోయిన అందగత్తెలు**

భూదాన్ పోచంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి): ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి పోచంపల్లి. ఇక్కత్ చీరలు, ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు. ఆకట్టుకున్న ఇక్కత్ చీరల ప్రక్రియ, డిజైన్ లు. అపూర్వ స్వాగతాని కి అబ్బురపడిన అందగత్తెలు. రుంజా సంగీతానికి, ఫాషన్ షో సంగీతానికి మైమరచి లయబద్ధంగా నర్తించిన సుందరీమణులు.ప్రపంచ సిల్క్ సిటీగా, సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రసిద్ధి గాంచిన భూదాన్ పోచంపల్లి అంతర్జాతీయ సుందరీ మణుల మన్ననలు పొందింది. గురువారం రోజున ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు భూదాన్ పోచారం పల్లి గ్రామాన్ని సందర్శించి, పోచంపల్లి చీరల తయారీ,డిజైన్,అద్దకం ఇక్కత్ వస్త్రాలను చూసి అబ్బురపడ్డారు.అంతేకాక రుంజా వాయిద్యం, సంస్కృతి, సాంప్రదాయ నాదస్వర ,కోలాటాల స్వాగతంతో మైమరచి పోయారు . సిందూరం, సంగీతం, చేతినేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది. గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం వద్దే స్థానికులు సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్లకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది, పువ్వుల మాలలు అందిస్తూ "పోచంపల్లికి

మిగతా 2లో..

## నష్టాన్ని పూడ్చే చర్యలు

# చేపట్టండి

**కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరించండి**

**యధాతథ స్థితి కొనసాగించుకుంటే జైలుకెళ్లక తప్పదు**

**భూములపై మరోమారు విచారించిన సుప్రీం**



న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు

మిగతా 2లో..

## సరస్వతీ పుష్కరాలు

# ప్రారంభం

**కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానం**

**సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి**



కాళేశ్వరం,మే15(ప్రజాజ్యోతి): కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు.

మిగతా 2లో..

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

**తక్షణమే చెల్లించి ఆదుకోండి**
**సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ**

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు

మిగతా 12లో..

## హుస్నాబాద్, సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్

**రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించా: బండి**

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): సైనిక్ స్కూల్ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హుస్నాబాద్,సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ కోసం గత నెల 15న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ను కలిశానని వివరించారు. ఈ సంద్భరంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూల్ ఏర్పాటు- కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారన్నారు. తన విజ్ఞప్తికి రాజ్‌నాథ్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా

మిగతా 12లో..

# స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

**కనిష్ట ధర 12..గరిష్ట ధర 75కు పెంపు**
**17వ తేదీనుంచి అమల్లోకి వస్తున్నట్లు ప్రకటన**



హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): మెట్రో రైలు ప్రయాణించే ప్రయాణికులకు ధరలవాత మొదలయ్యింది. ధరలను పెంచుతూ.. నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు

మిగతా 2లో..

## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

**ముంబై, హైదరాబాద్‌లలో ఇడి సోదాలు**
**భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం**

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు

మిగతా 2లో..

# సంపాదకీయం

## శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు. యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచింది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

మొదటిపేజీ తరువాయి..

తనిఖీలు చేసి.. భారీగా నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

## వక్ఫ్ సవరణ బిల్లు చెల్లుబాటు కేసు

### మే 20కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై మే 20న విచారణ చేపడతామని సుప్రీంకోర్టు గురువారం వెల్లడించింది. ఈ కేసులో మధ్యంతర ఉపశమనం అవసరమా కాదా అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎ.జి.మసిహ్‌లతో కూడిన ధర్మాసనం పరిశీలించనుంది. అప్పటివరకు, కేంద్ర ప్రభుత్వం చట్టంలోని నిబంధనలు అమలు చేయదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇచ్చిన హామీ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్‌ల విచారణ నుండి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ నెల 13న తాను పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ అంశంపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయాలనుకోవడం లేదని లేదా రిజర్వ్ చేయాలని కూడా అనుకోవడం లేదని మే 5న విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని సవలు చేస్తున్న పిటిషన్‌లపై తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతుందని అన్నారు. విచారణను నేటికి వాయిదే వేశారు.

## అపూర్వ స్వాగతానికి అబ్బురపడిన అందగత్తెలు



మొదటిపేజీ తరువాయి..

హృదయపూర్వక స్వాగతం" అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. పోచంపల్లి చేనేత టూరిజం పార్క్ ప్రవేశ దారం వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ" తెలంగాణ జరూర్ అనా" అంటూ నినదించారు.ఇక్కత్ చీరల తయారీని చూసి వీరు అబ్బురపడ్డారు. ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులోపరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి చక్కగా ప్రమోట్ చేశారు. 3 గంటలకు పైగా సాగిన కార్యక్రమంలోస్థానిక కళాకారులు వాయిద్యాలు, మెహందీ, చేనేత వస్త్రాల ప్రాధాన్యం, తయారీ, ఇక్కత్ చీరల ప్రత్యేక గుర్తింపును తెలియజేస్తూ స్థానిక సంస్కృతితో కంటెస్టెంట్ లను పూర్తిగా మమేకం అయ్యేలా చేశారు. ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా కార్యక్రమాలను ప్లాన్ చేసారు. చివరలో అందగత్తెలకే అసూయపుట్టేలా నిర్వహించిన ఫ్యాషన్ షో పోచంపల్లి సందర్శనలో ప్రత్యేక





ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకతకంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అంతేకాక చీరలను పట్టుకొని చూసి పరవసించారు. చేనేత టూరిజం పార్కు లో స్థానిక కళాకారులు ప్రదర్శించిన రుంజా కిన్నెర,వాయిద్యాల మధుర సంగీతం అందగత్తెలను మంత్రముగ్ధుల్ని చేసింది. కొందరు కంటెస్టెంట్ లు స్వయంగా రుంజా వాయించగా, మరికొందరు సంగీథానికి లయబద్ధంగా నాట్యం చేశారు. చేనేత పార్కులో ఏర్పాటు చేసిన మెహింది స్టాల్ వద్దచేతులకు మెహందీ వేయించుకొన్నారు.
సందర్శన కంటెస్టెంట్ లు స్థానిక కళాకారుల నుంచి మెహందీ టాటూలు వేయించుకున్నారు. అరి చేతులపై నెమలి సోయగం, నాజూకైన నక్షత్రాలు, పువ్వుల డిజైన్లతో మురిసిపోయిన బ్యూటీలు ఫోటో సెషన్లకు పోజ్ ఇచ్చారు. రాట్నం తో నూలు వడికే విధానం ను సుందరీమణులు పరిశీలించారు.
కొంత మంది స్వయంగా రాట్నం ఒడికి మురిసిపోయారు. పోచంపల్లి చేనేతగ్రామీణ పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన పోచంపల్లి,వెంకటగిరి ,గొల్లభామ, నారాయణపేట, వస్త్రాల ప్రదర్శన ను సందర్శించారు. చివరగా యాంపి థియేటర్లో భూదాన్ పోచంపల్లి ప్రస్థానం, హ్యాండ్లూమ్‌పై ప్రత్యేక వీడియోను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లకు ప్రదర్శించారు. జిల్లా యంత్రాంగం ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా చక్కని ఏర్పాట్లు చేసింది. మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల రూరల్ టూర్ నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాగం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతో
జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు నేతృత్వంలోపోచంపల్లి గ్రామ చేనేత పార్కులోఅందాల భామల కోసం చక్కని ఏర్పాట్లు చేశారు. చేనేత పార్క్ కు ప్రపంచానికి పరిచయం చేసేలా వరల్డ్ టూరిజం లో ప్రత్యేక గుర్తింపు దక్కేలా ఆకర్షణగా నిలిచింది.ప్రపంచ అందగత్తెలే అచ్చెరువు పొందేలా అసూయ పుట్టేలా భారతీయ నారిమణుల ఇక్కత్ చీరల ఫ్యాషన్ షో అద్భుతం గా సాగింది.సంప్రదాయం ఉట్టిపడేలా ధరించిన చేనేత, ఇక్కత్ వస్త్రాలతో ఆత్మవిశ్వాసం నింపుకున్న యువతులు యాంపి థియేటర్ వేదికగా జోష్ నింపారు.షో జరుగుతున్నంత సేపు ప్రపంచ అందగత్తెలు కళ్ళార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు. షో చివరలో ఫ్యాషన్ షో లో పాల్గొన్న యువతులను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు కలసి అభినందించారు. స్థానికులు ఈ షో ను ఆసక్తిగా తిలకించారు. ఈ ఫ్యాషన్ షో స్థానికులకే కాదు.. అందగత్తెలకు సరికొత్త అనుభూతి మిగిల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చీరల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇక్కత్ అనేది ఒక బ్రాండ్ నూలు ఉడకబెట్టడం,వడకడం,రంగుల అద్దకం వంటి టెక్నాలజీ ఎక్కడ లేనివిధంగా పోచంపల్లి లోనే ఉంటుందని తెలిపారు .పోచంపల్లి చేనేత చీరలు పూర్తిగా చేతితో మగ్గంపై ఎన్నో సంవత్సరాల నుండి చేస్తున్న సంప్రదాయ కల అని, ఎంతో మంది మహిళలు ఇక్కత్ చీరల ద్వారా జీవనం పొందుతున్నారని తెలిపారు.పోచంపల్లి చీరల డిజైన్ కూడా ఒక ప్రత్యేకత సంతరించుకుందని, భూదానోద్యమంతో భూదాన్ పోచంపల్లి ప్రసిద్ధి పొందగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో గుర్తింపు పొందాయని ,2021లో ఉత్తమ పర్యాటక గ్రామంగా ప్రపంచ ఖ్యాతి పొందినదాని తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కార్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల నుండి పోచపల్లిలో చీరలు నేస్తున్నారని, ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని ,పోచంపల్లి చీరల ప్రక్రియ విశేషమైన అద్భుతమైన ప్రక్రియ అని,పోచంపల్లికి యునెస్కో గుర్తింపు రావడం ఆశా మాషీ కాదని అన్నారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కొర్రా లక్ష్మి, రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిపి అక్షన్స్ యాదవ్, పోచంపల్లి టూరిజం పార్క్ ఎండి ఉపేందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..



దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.
కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరఫున పోరాడుతున్న ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

## నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి..

న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల



అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

## స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

మొదటిపేజీ తరువాయి..

లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టు-కుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ- సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అయినా మెట్రోలో ప్రయాణించందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

- లక్ష్యంతో చదువుల్లో ముందుండాలి
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ మే 15 (ప్రజాజ్యోతి) :** ఉట్నూర్ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని లక్ష్యంతో చదువుకోవడంలో ముందుండాలని నేటి శ్రమ రేపటి ఉన్నతికి దోహదం చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు గురువారం ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల కేబీ కాంప్లెక్స్ మైదానంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ. చదువుతోనే మన తలరాతలు మారుతాయని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలన్నారు. గొప్ప లక్ష్యాలను పెట్టుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. చదువుకునే విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం హార్టికల్చర్ ద్వారా మామిడిపండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడి అంబాజీ, ఏపీఓ(పివిటిజీ) మెస్రం మనోహర్, పీజీ హెచ్ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భాస్కర్, జిల్లా గిరిజన క్రీడా అధికారి పార్థసారథి, పిడిలు, కోచ్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ డీఈవో రామారావు చేతుల మీదుగా మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరపత్రాలు విడుదల




**ఖానాపూర్ మే 15 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లాలోని ఆదర్శంగా నిలుస్తూ అవార్డు పొంది మొన్న జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యంత ప్రతిభ ఈ విద్యార్థులు కనబరిచారు ప్రవేట్ పాఠశాలకు దీటుగా విద్యా విజ్ఞానంలో క్రీడల్లో ఇక్కడ రాణించడం అభినందనీయం ఈ మేరకు పాఠశాల యాజమాన్యం రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా విద్యాధికారి పి.రామారావు లు గురువారం విడుదలచేశారు. ఈ సందర్భంగా కరపత్రాల్లో పొందుపర్చిన విషయాలను ఆసక్తిగా చదివి పాఠశాల సిబ్బందిని ప్రశంసించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, కిషన్ ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మందు అలవాటు చేస్తున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్


– జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజాజ్యోతి) :** గంజాయి మత్తుమందులకు అలవాటు పడుతున్న యువతను తప్పుదోవ పట్టించడానికి నిర్మల్ జిల్లాకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్ కొత్త ప్రక్రియతో మత్తు ఇంజక్షన్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్న సంఘటన నిర్మల్ జిల్లాలో జరిగినట్లు ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు ఈ మేరకు పోలీసులు వివిధ కోణాల్లో మత్తుమందు వినియోగ వినియోగాన్ని నియంత్రించడంలో భాగంగా నారిశక్తి పోలీస్ అక్క సఖి అవగాహన గ్రామ గ్రామాల్లో కల్పించి మాట వేసి నలుగురు వ్యక్తుల్ని పట్టుకున్నట్లు ఎస్పీ జానకి షర్మిల వివరించారు పట్టుబడ్డ నిందితుల్లో షేక్ ఫర్ దిన్ ల్యాబ్ టెక్నీషియన్ గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తూ మెడిసిన్ గురించి అవగాహన కలిగి యూట్యూబ్ లో మత్తు ఇంజక్షన్ తీసుకునే విధానాన్ని తెలుసుకున్నాడు మిడజోలం అనే మత్తు ఇంజక్షన్ గంజాయి కన్నా అదనంగా మతిస్తుందని ఎంతమంది యూత్ ను అలవర్చుకొని కాలంగా సమోచేసుకుంటున్నారు అయితే కస్టమర్లను పట్టణంలోని బయలు బజార్ ఏరియాకు తీసుకొని ఒక్కొక్కరికి ఇంజక్షన్ ఇచ్చి 500 రూపాయలు వసూచేసుకొని ఇది మనకి అలవాటు పడ్డారని ఎస్పీ తెలిపారు గురువారం షేక్ ఫర్ దిన్ ఎక్సరే టెక్నీషియన్ నిర్మల్ మహమ్మద్ పర్వేజ్ స్టూడెంట్ నిర్మల్ చౌహాన్ గోవిందా ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అబ్దుల్ దినేష్ ల్యాబ్ టెక్నీషియన్లను అరెస్టు చేశారు 26 మెడ జోనల్ ఇంజక్షన్ బుడ్లను 10 సిరాంజలను 4 సెల్ ఫోన్లను జప్తు చేసి రిమాండ్ కు పంపి నట్లు తెలిపారు ఈ కేసులో అత్యంత చాకచక్యం వహించి చేదించిన ఏ ఎస్ పి రాజేష్ మీనన్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎస్సై నరేష్ కానిస్టేబుల్ సాయి నవీన్ లను జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

## ఖానాపూర్ శాఖ గ్రంథాలయ ఆవరణలో కోతుల సందడి

భయాందోళనలో పాఠకులు

**ఖానాపూర్ మే 15(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో గల గ్రంథాలయ ఆవరణలో కుప్పలు తిప్పలుగా కోతుల సందడి వల్ల పాఠకులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు గ్రంథాలయంలో రెగ్యులర్గా పాఠకులు వివిధ కోర్సులకుఉద్యోగా పోటీ పరీక్షలకు లైబ్రరీలలో ఉంటూ చదువుకుంటున్నారు ఇందులో ఎక్కువ శాతం యువతులు కావడం వల్ల రీడింగ్ రూమ్లో నుండి బయటకు వెళ్లాలంటే కోతుల వల్ల గంటల తరబడి రూమ్లోనే నిరీక్షిస్తున్నారు. ఆడపిల్లలు బయటకు కనీసం టాయిలెట్ వెళ్లడానికి వీలుకాకుండా ఆవరణలోనిచెట్లపై గుంపులు గుంపులుగా కోతులు చేరి పాటకుల్ని భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి ఈ మేరకు కోతుల నివారణ కోసం ఒక వ్యక్తి కర్రను చేతిలో పట్టుకొని వాటిని తరిమేసే ప్రక్రియలో ఉండగా అవి దాడి చేయడానికి పైపైకి రావడంతో భయపడుతున్నారు గ్రంథాలయంలోనే కాకుండా పట్టణంలో అనేకచోట్ల కొతుల బెడద తీవ్రమై అవి ఇళ్లలోకి తెచ్చుకుపోయి వంట తినుసామాగ్రిని కూరగాయలు బోళ్లను చిందర వందర చేస్తున్నాయి కర్రలతో బెదిరిస్తే పైన పడి ఇప్పటికే దాడులు చేసిన సంఘటనలు అనేకం ఉండగా ఇద్దరు మరణించిన సంఘటనలు కూడా ఇక్కడ జరిగాయి ఇటీవల మున్సి పల్ శాఖ కొన్ని కోతులను పట్టి బయట ప్రాంతాలకు తరలించిన తిరిగి అదే పరిస్థితి కొనసాగడంతో కోతుల్ని పూర్తిగా నివారించడానికి మున్సిపల్ శాఖ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలతో పాటు వ్యాపారస్తులు గ్రంథాలయ పాఠకులు కోరుతున్నారు.

## జనహిత అన్నపూర్ణ 338వ సారి అన్నదాన కార్యక్రమం




**బెల్లంపల్లి, మే 15(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 338 వ సారి గురువారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు దాతల కోరిక మేరకు 338వ సారి దాత అసిఫాబాద్ వాస్తవ్యులు కీ.శే. తాటిపెల్లి శంకర్ గారి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అల్లుళ్ళు శ్రీమతి శ్రీ

### తాటిపెల్లి శంకర్ జయంతి సందర్భంగా అన్నదానం

కొత్తపల్లి సౌజన్య శ్రీకాంత్ దంపతులు, శ్రీమతి శ్రీ కొండ శైలజ–సంతోష్ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు కొత్తపల్లి సౌజన్య–శ్రీకాంత్ దంపతులు, కొండ శైలజ గార్లు మరియు జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోల సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ క్యాంటిన్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు






**బెల్లంపల్లి, మే 15(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి పట్టణంలో బిజెపి నాయకురాలు నల్లుల సంగీత న్యాయవాది మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు,అన్నదానం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ:మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో సేవకార్యక్రమాలు ప్రారంభించి, వలస వెళ్లే వారికి, బడుగు బలహీన వర్గ ప్రజలకు అన్నదానం, అలాగే అనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు, పేదవారికి సహాయంలో నేను ఎప్పుడు ముందుంటు మోడీ క్యాంటీన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, బెల్లంపల్లి టౌన్ ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజేష్ పూలే ప్రశాంత్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలికలకు ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశానికి దరఖాస్తులు

– సిడిపిఓ సరిత వెల్లడి



**ఖానాపూర్ మే 15(ప్రజా జ్యోతి) :** జిల్లా పాలనాధికారి ఉప పాలనాధికారి ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో గల అనాథ బాలికలకు ఉచిత పాలిటెక్నిక్ లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఖానాపూర్ సిడిపిఓ సరిత ప్రకటనలో తెలిపారు. 2025 –26 సంవత్సరానికి గాను రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ అమీర్పేట్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉచితంగా ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నమన్నారు ఈ అకాడమిక్ ఇయర్ లో పదో తరగతి పాస్ అయిన ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ ,(అనగా అనాధలు మరియు తల్లి గాని తండ్రి గాని కోల్పోయిన) అమ్మాయిల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందిఅన్నారు ప్రవేశాలకు దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 19 నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో, ఆశ్రమ పాఠశాలలో, మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుచున్న అమ్మాయిలు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుకు జతపరచవలసిన దృవపత్రములు ఈ క్రింది విధంగా మండల రెవెన్యూ అధికారి కార్యాలయము నుంచి ఆదాయము నివాసం కులం తల్లి, తండ్రి, మరణించిన దురవపత్రములతొ పాటు పదో తరగతి పాసైన ఆన్లైన్ మెమో, బోనఫైడ్, టి సి. బాలికల ఆధార్ కార్డు జిరాక్స్. 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలనిసీడిపివో వివరించారు. టటముఖ్య గమనికటట) (అనాధలైన బాలికలకు మండల రెవెన్యూ అధికారి యొక్క ధ్రువపత్రములు అవసరము లేదని తెలిపారు. తల్లి,దండ్రులు మరణించిన దురపత్రములు జతపరిస్తే చాలన్నారురెండు సెట్ల జిరాక్సుల కాపీలతో సమర్పించాలని చిరునామా బాల పరిరక్షణ విభాగము బాల రక్షక భవన్ గొల్లపేట నిర్మల్ రవి రాజ్ భవనం భూషణ్ రెడ్డి భవనం నకు ఎదురుగా దరఖాస్తుల సమర్పించుకోవాలని ఈనెల 19 సాయంత్రం 5 గంటల వరకు అవకాశముందని సిడిపిఓ సరితా తెలిపారు.

## పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఖానాపూర్ ఎంఎల్ఎ బొజ్జు పటేల్




**ఖానాపూర్ మే 15 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో గల పలు గ్రామాలలో మృతి చెందిన అనారోగ్యం పాలన కుటుంబాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పరామర్శించారు మండలంలోని కిష్టాపూర్, రాంనాయక్ తండా, సోనాపూర్, గ్రామా లకు చెందిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

– ఎంపీడీవో రాధా రాథోడ్



**లక్ష్మణ చాంద, మే 15 (ప్రజా జ్యోతి) :** మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుండాలని ఎంపీడీవో రాథోడ్ రాదా అన్నారు. గురువారం రోజున బోరిగాం తండాలో వరల్డ్ విజన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కిరాణా దుకాణాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతు జాద శోభ సందీప్ ముగ్గురు పిల్లలతో పోషణకు భారంగా ఉన్న నిరుపేద కుటుంబానికి వరల్డ్ విజన్ సంస్థ చేయూత నందించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇచ్చి వారి ఉపాధి కోసం కిరాణా షాపును ఏర్పాటు చేశారన్నారు. మంచి కార్య క్రమాలను నిర్వహించే వరల్డ్ విజన్ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు కూడా నిరుపేదలను గుర్తించి వారికి చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ సంస్థ మేనేజర్ బ్రహ్మన్న మాట్లాడుతు మనదేశంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండి రాష్ట్రపతిగా, కలెక్టర్లుగా, ఎస్పీలుగా, ఎమ్మార్వోలుగా, ఎస్సైలుగా పురుషులతో సమానంగా ముందుండి శక్తిమంతులుగా ఎదిగారని అన్నారు. వరల్డ్ విజన్ సంస్థ ద్వారా అందిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మమత, అజయ్, వరల్డ్ విజన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన గజానంద్ నాయక్



**నార్నూర్ మే 15(ప్రజా జ్యోతి) :** మండలంలోని గుండాల గ్రామానికి చెందిన రాథోడ్ యశ్వంత్ రావ్, తారాచందల మాతృమూర్తి స్వర్గీయ రాథోడ్ సుందల్ బాయి పెద్దకర్మ కార్యక్రమానికి జసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, భరత్ చౌహన్, డాక్టర్ నారాయణ, మధుకర్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రాథోడ్ యశ్వంతరావు, హరిచంద్ రాథోడ్, గణేష్ బాబూలాల్ మహారాజ్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## సింగరేణి నుండి 5 లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఎన్ఎస్పిసిఎల్ ఒప్పందం



**రామకృష్ణాపూర్, మే15 (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఛత్తీస్గఢ్ రాష్ట్రం దుర్గాపూర్లో ఉన్న ఎన్ఎస్పిసిఎల్ గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూామెంట్ ఎస్డీఎం సుభాని సమక్షంలో సింగరేణి జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్ వి.రాజశేఖర్ రావు, ఎన్ఎస్పిసిఎల్ సీఈవో దివాకర్ కౌశల్, జనరల్ మేనేజర్లు నీల్ కమల్, పలాష్ లు అగ్రిమెంట్ పై సంతకాలు చేసారు. ప్రముఖ జాతీయ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆయన ఎన్టీపీసీ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న జాయింట్ వెంచర్ కంపెనీ ఎన్ఎస్పిసిఎల్, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో దుర్గాపూర్ వద్ద ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ బొగ్గును సరఫరా చేయనున్నారు. సింగరేణి సంస్థ నాణ్యత గల బొగ్గును తగిన పరిమాణంలో సకాలంలో అందజేస్తుందని, కనుక తాము ఈ కంపెనీ నుండి బొగ్గు కొనడానికి ముందుకు వచ్చామని ఎన్ఎస్పిసిఎల్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్లు శ్రీనివాసరాజు,సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి సమావేశం నిర్వహించిన మఖ్తల్ సీఐ రామ్ లాల్




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 15 (ప్రజా జ్యోతి):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కురేషిలు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులతో గురువారం ఉదయం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ పోలీస్ స్టేషన్లో మఖ్తల్ సీఐ రాంలాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక శాంతి సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామ్ లాల్, ఎస్సై కృష్ణం రాజు లు మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ముఖ్యంగా ఖురేషిలు గోవులను వధించరాదని, చిన్న ఎద్దు లను కొయ్యరాదని తెలిపారు. వెటర్నరీ డాక్టర్ సర్టిఫైడ్ చేసిన వాటినే వధించాలని లేనీ యెడల అక్రమంగా గోవులను వధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువకులు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎవరికి ఎలాంటి సమాచారం ఉన్న అక్రమ రవాణా జరుగుతున్న సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవుల అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ ఖురేషి లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గిరిజన మాడల్
# రెసిడెన్షియల్‌లో మిగిలిన సీట్లకు ప్రవేశం




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 15:** ఏకలవ్య గిరిజన మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో 2025.2026 విద్య సంవత్సరమునకు 10.తరగతి పూర్తిచేసిన గిరిజన విద్యార్థులు దరఖాస్తులు చేసుకొనుటకు ఆర్ సి ఓ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో మిగిలిన సీట్లకై ప్రవేశం ఉన్నట్లు వారు తెలిపారు 10వ తరగతి పరీక్షల్లో వచ్చిన మార్కులను బట్టి ఎంపిక చేయబడునని వారు తెలిపారు ఆసక్తి గలవారు బాలానగర్ కల్వకుర్తి నుండి దరఖాస్తు పారంను పొందవచ్చును దరఖాస్తు తోపాటు అన్ని అర్హత ధ్రువీకరణ పత్రములను జత చేసి తేదీ 24.5.25 నాడు సాయంత్రం నాలుగు గంటల లోగా సంబంధిత ప్రిన్సిపాల్ కు ఇవ్వవలెను దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడును తేదీ 26.5.25. నాడు ఉదయం 10 గంటలకు బాలానగర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం యందు కౌన్సిలింగ్ నిర్వహించబడును దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు చేరిన తర్వాత మిగులు సీట్లకు గాను అదే తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడును ఎంపీసీ సీట్లు 14 బైపిసి సీట్లు 48 సిఇసి సీట్లు 33 మొత్తం 95 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు ఎంపిక అయిన విద్యార్థులకు ఉచిత వసతి భోజనం నోటు పుస్తకాలు బెడ్స్ దుస్తువులు కల్పించబడును సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 9415606618. 9855737578. 9885738387. 8520041973 నెంబర్లను సంప్రదించగలరని వారు తెలిపార

## ప్రమాదాలకు ఆస్కారం లేకుండా
# అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**గద్వాల మే15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటూ అధికారులు పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బీచుపల్లి నుంచి పుల్లూర్ జంక్షన్ వరకు ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్ గుర్తించి,వాటిపై సోమవారం నాటికి పోలీసు,జాతీయ రహదారుల అధికారులతో సంయుక్త పరిశీలన జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రవల్లి నుండి గద్వాల వరకు ప్రమాద సూచిక బోర్డులు,హెచ్చరికల గుర్తులు, కల్వర్టుల మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు.గద్వాల నుంచి రాయచూర్ మార్గంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలకు అవకాశమున్నదని,వాటిని ప్రమాణాలతో అనుగుణంగా సవరించాలని, వాహనదారులకు భద్రతతో పాటు సౌలభ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద రాత్రి వేళల్లో సరైన వెలుతురు,స్పష్టమైన సైన్‌బోర్డులు, బారికేడింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు సమతలంగా ఉండేలా, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మంచి వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు.అవసరం మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను మరమ్మతులు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పోలీసు అధికారులే కాకుండా సంఘటన స్థలానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కూడా హాజరయ్యేలా చూడాలని, దీనివల్ల ప్రమాదానికి గల కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకొనుటకు వీలు కలుగుతుందన్నారు. తాత్కాలిక మరమ్మతుల కొరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.హైవే పక్కన, జములమ్మ రోడ్డులో ఉన్న మద్యం దుకాణాలు,ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు.పోలీస్, ఆర్ %ь% బీ,ఆర్ %ь% బి,పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ మొగలయ్య,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,పంచాయతీరాజ్ పి.ఆర్ దామోదర్ రావు,జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ హిమాన్షు గుప్త ,ఎక్సైస్,పోలీస్,పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి డి.ఈ లు, ఎ.ఈలు,తదితరులు, పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపులో లారీల సమస్య లేకుండా చూసుకోవాలి
## – అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

**వనపర్తి టౌన్, మే 15 (ప్రజా జ్యోతి):** ధాన్యం తరలింపులో లారీల సమస్య లేకుండా చూసుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ కార్యాలయంలో గురువారం డిప్యూటీ సుపరిడేంట్ అఫ్ పోలీస్, డిస్ట్రిక్ట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ (డిఆర్డిఓ), డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల తో మాట్లాడి ప్రతి సెంటర్ కు లారీలు పెట్టాలని, ధాన్యం తరలింపులో లారీల సమస్య లేకుండా చూసుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లేనిపక్షంలో కాంట్రాక్ట్ లైసెన్స్ ని రద్దు చేస్తామని వారిని హెచ్చరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం తరలింపుకు అదనపు లారీలు ఏర్పాటు చేయవలసిందిగా రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారికి అదేశాలు జారి చేశారు. ఎవరైనా లారీలు పెట్టడానికి ఇబ్బంది కలిగిస్తే జిల్లా సుపరిడేంట్ అఫ్ పోలీస్ కు పిర్యాదు చేయగలరని ఈ సందర్భంగా అదేశించారు.



# అన్నదాతల అవస్థలకు గత బిఆర్ఎస్ పార్టీనే కారణం

– వరి ధాన్యం కొనుగోళ్లపై మాజీ మంత్రి మాట్లాడిన తీరు హాస్యాస్పదం
– మిషన్లు లేని రేకుల షెడ్డుకు రైస్ మిల్లు అని అనుమతులు ఇచ్చిన ఘనత మీది
– 150 రైస్ మిల్లులు నేడు బ్లాక్ లిస్టులో ఉన్నాయంటే ఆ పాపం మీది కాదా..
– అన్నదాతల అవస్థల పట్ల అనుక్షణం పర్యవేక్షిస్తున్న వనపర్తి శాసనసభ్యుల్నుతూడి మేఘారెడ్డి
– మీడియా సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, మే 15(ప్రజా జ్యోతి):** వరి ధాన్యం కొనుగోళ్లపై మాజీ మంత్రి మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని, గత పదేళ్లుగా ఇష్టానుసారంగా వ్యవహరించి 150 రైస్ మిల్లులను బ్లాక్ లిస్టులో చేర్చిన ఘనత మాజీ మంత్రిదేనని వనపర్తి మార్కెట్ యార్డ్.అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెబ్బేరు మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డిలు మాట్లాడారు. వనపర్తి జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన పనులు ఎంతో చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు.300 లారీలతో నిత్యం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల సేకరణ జరుగుతుందన్నారు.200ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన వనపర్తి మార్కెట్ యార్డులో వర్షపు నీరు నిలవడానికి కారకులు ఎవరని.. కమిషన్ల కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పనులు చేసిన మీరు నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు.ఏసీ రూముల్లో కూసోని ప్రెస్ నోట్లు రిలీజ్ చేయడం కంటే నిజ నిజాలను అధికారుల వద్ద తెలుసుకొని ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తే బాగుంటుందన్నారు.హమాలీల ఇబ్బంది ఉందని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొంతమంది హమాలీలను సొంతంగా ఏర్పాటు చేసి రైతులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నామని వారు అన్నారు.రైతులందరూ సంతోషంగా ఉన్న రైతుల ముసుగు తొడుక్కున్న కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని అబాసు పాలు చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అన్నదాతల గురించి ఆపసోపాలు పడే నాయకులు అవసరమైతే సమస్యల పరిష్కారానికి తగిన సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని అవి చేయకపోగా ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయాలన్న ఉద్దేశంతో లేని పోనివి సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందడం బాగుండదని వారు హెచ్చరించారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సన్నరకం వడ్లకు ప్రభుత్వం బోనస్ ఇస్తోందని,దీంతో నిజమైన రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షిస్తున్నారని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.నాడు వరివేస్తే ఉరి అన్న పరిస్థితుల నుంచి నేడు వరి వేస్తే "సిరి" అనే విధంగా పరిస్థితులు మారాయని వారన్నారు.యూరియా కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడి చనిపోతే సినిమా హాళ్ల ముందు లైన్లో నిలబడి చనిపోతే సినిమా హాలు వాడిదా తప్పు, మీటింగ్ వచ్చిన రైతు చనిపోతే మీటింగ్ వారిదా తప్పు అని రైతులను అవమానపరిచిన మీరు నేడు నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రపంచ సుందరీమణుల మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదు అన్న మాజీ మంత్రి...ప్రపంచ సుందరీమణులకు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్ను ప్రశంసించపోగా విమర్శించడం పట్ల మీకుచ్చిత బుద్ధి ప్రజలకు అర్థమవుతుందన్నారు.రైతు సమస్యలకు అందాల పోటీలకు లింకు పెట్టి మాట్లాడే మీరు మీ వక్రబుద్ధిని చూపించారని మండిపడ్డారు. మహిళలను కించపరిచి మెట్టు దెబ్బలు తిన్నవారు... సినీ తారల కుటుంబాలలో చిచ్చుపెట్టి కూల్చిన వారు మీరు అన్న సంగతి మర్చిపోకడన్నారు.అన్నదాతలు ఆనందంగా పంటను విక్రయిస్తుంటే చూసి ఓర్వలేని మీలాంటి మాజీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించడం మానుకొని వీలైతే రైతు సమస్యల పరిష్కారానికి సహకరించాలన్నారు.ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీహరి రాజు, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, ఖిల్లా ఘణపురం మండల నాయకులు రవినాయక్, యుగంధర్ రెడ్డి, మండ్ల దేవన్న నాయుడు పాల్గొన్నారు.

# పేట కొడంగల్ ఎత్తిపోతల అనుమతులపై స్పష్టత ఇవ్వాలి

– ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం జరిగితే ప్రాజెక్టును అడ్డుకుంటాం
– రైతాంగానికి మార్కెట్ ధరచెల్లించాలి:మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 15 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరతో చేపట్టిన పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నీటి వనరుల శాఖ తరపున అన్ని రకాల అనుమతులు లేవని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబరు 14 ద్వారా చేపట్టిన ఈ పథకంకి ముందుగా నీటిపారుదల శాఖ మరియు మైనింగ్ ఫారెస్ట్ శాఖల అనుమతులను పొందాల్సి ఉండగా అలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును ఆధార బాధరగా చేపట్టడం సరైనది కాదని వారన్నారు. పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ ఆత్మకూరు అమరచింత మండలాలకు చెందిన రైతులు ఎంతో నష్టపోవడం జరుగుతుందని చెప్పారు 1.3 టీఎంసీ సామర్థ్యం గల భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా 90 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఎలా నీళ్లను తరలించకపోతారో ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సమాధానం చెప్పాలని అన్నారు. ఈ ప్రాంత రైతన్నలకు నష్టం జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ సహించదని వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఎలాంటి అనుమతి లేని ఈ ప్రాజెక్టు భూసేకరణ విషయంలో పోలీసులతో బలవంతంగా సర్వే పనులను పూర్తి చేయించడం ఎంతవరకు సరైన విషయము అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు పి శ్రీనివాసరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి లు తమ సొంత కాంట్రాక్టర్ల ద్వారా సొమ్ము చేసుకోవడం కోసము ఎలాంటి పనులు చేయకుండానే అడ్వాన్సుగా 100 కోట్ల బిల్లులను పెట్టడం చూస్తుంటే ఈ ప్రాజెక్టుల్లో ఎంత అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఊట్కూరు పెద్ద చెరువు నీలను నింపే విషయంలో ఆ రైతంగానికి ఇప్పటివరకు ఎలాంటి అవగాహన లేదని ఇప్పటికే చెరువు ఉరిపక్కల ఉండడం వలన వర్షాకాలంలో గ్రామంలోని ఇండ్లలో తేమవచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు గాను ఆ గ్రామస్తులకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంత రైతాంగాన్ని మాయమాటలు చెప్పి ఏదో విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అనుకోవడం సరైనది కాదని ఈ ప్రాంతా రైతాంగానికి నష్టం జరుగుతుంటే మౌనంగా ఉండడానికి బిఆర్ఎస్ పార్టీ వారి వెంబడి ఎప్పటికీ ఉంటుందని రైతుల కోసం ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆయన తెలియజేశారు. నిజంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి కొడంగల్ ప్రాంతానికి సంబంధించిన రైతాంగానికి సాగునీరు అందించాలని చిత్తశుద్ధి ఉంటే వేరే మార్గాలు ఎన్నో ఉన్నాయని వాటిని వదిలి చిన్న రిజర్వాయర్ అయిన భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా తీసుకుపోవాలనుకోవడం ఈ ప్రాంత రైతన్న కడుపు మీద కట్టడం అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతంగానికి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు లేని పక్షంలో తమ పార్టీ తరఫున రైతులకు పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్,పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు,నర్వ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,ఊట్కూరు మాజీ జడ్పిటిసిలు అరవిందు కుమార్,అశోక్ కుమార్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మొగిలప్ప,జగ్గలి రాములు,అన్వర్ హుస్సేన్,బిఆర్ఎస్ మక్తల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గవినోళ్ళ నరసింహారెడ్డి, జుట్ల శంకర్,గాల్ రెడ్డి,మనన్,జుట్ల సాగర్, శివారెడ్డి ,చందపూర్ అశోక్ గౌడ్, తిర్లపురం కృష్ణ ,బాలప్ప, మామిళ్ళ అమ్రేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం
## – బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు



**వనపర్తి టౌన్, మే 15 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యం దిశగా అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు విజ్ఞప్తి చేశారు. మహిళాఅభివృద్ధి శాఖ జిల్లా బాలల పరిరక్షణా విభాగం ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ కార్మికులకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల నిర్మూలన కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు హాజరై మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యం దిశగా అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఎవరైనా అలా కాకుండా తక్కువ వయస్సు ఉన్న బాలికకు బాలురులకు పెళ్లి చేయాలని చూస్తే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయబడుననీ హెచ్చరించారు. అదే విధంగా అనాధ పిల్లలకు దుర్గాబాయి దేశముక్ కు కళాశాలలో పాలిటెక్ పాలిటెక్నిక్ ఎగ్జామ్ రాయకుండా నేరుగా ప్రవేశాలు కల్పించబడునని చెప్పారు. ఎవరైనా బాలలు ఆపదలో రక్షణ, సంరక్షణ అవసరం ఉంటే వెంటనే జిల్లా బలాల పరిరక్షణా విభాగం 1098 టోల్ ఫ్రీ నంబర్ కి సంప్రదించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సాయి ఈశ్వరి, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, ఉపాధి హామీ పథకం కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్**



**తొర్రూరు, మే 15 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దుచేసి 44 రకాల కార్మిక చట్టాలను అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ముందు మే 20న జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడపత్రికలను కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓమ బిక్షపతి, జమ్ముల శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం అత్యధిక శాతం శ్రామిక ప్రజల జీవితాలు వారి జీవనోపాధిపై దాడి చేస్తుందని.. పేదరికం ఆకలి పోషకాహార లోపం మరియు నిరుద్యోగ%ళి%, ఆకాశాన్ని అంటుతున్న ధరలను పెంచి కార్పొరేట్ మరియు బడా వ్యాపార సంస్థలకు లాభాలు చేకూర్చేలా బిజెపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న తీరును మార్చుకొని నల్ల చట్టాలను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలుకై మే 20న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్, కార్మిక సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్ వీరయ్య, ఇసం పెల్లి యాకన్న, ఎం మల్లయ్య, సిహెచ్ సురేష్, బిక్షపతి, మహేందర్, వెంకన్న, నరసింహ, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృథా చేస్తున్న పాలకులు

**- కొద్దిపాటి దురానికి సైతం హెలికాప్టర్లు వాడుతున్న మంత్రులు**
**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి**



**వరంగల్ సిటీ, మే15(ప్రజాజ్యోతి) :** ప్రజాధనానికి రక్షణగా ఉండాల్సిన పాలకులు నేడు భక్షకులుగా మారి తెలంగాణ రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. బుధవారం మీడియా ప్రతినిధులతో తన కార్యాలయంలో రాజనాల మాట్లాడుతూ ఒకపక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతుంటే మరోపక్క తెలంగాణ మంత్రులు కొద్దిపాటి దూరానికి సైతం హెలికాప్టర్లను వాడుతూ కోట్ల రూపాయలు వృథా చేస్తున్నారు. ముఖ్యమంత్రికి బిజీ షెడ్యూల్ ఉండడం వల్ల హెలికాప్టర్ లేదా ప్రత్యేక విమాన ప్రయాణాలు చేస్తుంటారు. కానీ హైదరాబాద్ కు 100 నుంచి 150 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి సైతం కొందరు మంత్రులు హెలికాప్టర్లను వాడుతూ ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ సిఎం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వైయస్సార్ తప్ప అందరు మంత్రులు రోడ్డు లేదా రైలు మార్గంలో ప్రయాణించేవాళ్లని గుర్తు చేశారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఎప్పుడూ రైలు లేదా రోడ్డు మార్గంలో ప్రయాణం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే వారు, అలాగే సామాన్య ప్రజలతో సమానం అనే భావన కలిగించేవారు. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం పాలకులు విచ్చల విడిగా ప్రజల సొమ్ముని తమ ఇష్టానికి వాడుకున్నారు. పాలకులు ఎప్పుడు ప్రజలకు జవాబు దారీగా ఉండాలే తప్ప తమ ఇష్టానికి పనిచేయకూడదని అన్నారు. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులను దుర్వినియోగం చేయవద్దని రాజనాల శ్రీహరి కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా పార్టీ పై ఉన్న అభిమానంతో మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని, మళ్ళీ రేవంత్ రెడ్డి యే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# ఖబర్దార్ జగ్గారెడ్డి

**- ఈటల రాజేందర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం**
**- నిన్ను బయట తిరుగనీయకుండా చేస్తారు మా బిజెపి సైనికుడు**
**- అందాల పోటీలో పాల్గొంటున్న వారి పర్యటన కోసం చిరు వ్యాపార సముదాయాలను కూల్చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతాం**
**- బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, మే 15(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పై జగ్గారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ అనే వ్యక్తి ప్రజల చేత 7 సార్లు ఎన్నుకోబడి జనం మెచ్చిన నాయకుడిగా నిలిచాడు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతిని అక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే ఆ యొక్క ప్రశ్నలకు జవాబు ఇవ్వలేక జగ్గారెడ్డి అనేటోడు పదవి కోసం విచ్చలవిడిగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. జగ్గారెడ్డి నీకు ఏమైనా బుద్ధి ఉందా టి పి సి సి పదవి కోసం రేవంత్ రెడ్డి ని ఎన్ని మాటలు అన్నావో నీకు గుర్తుందా, అదే ఇప్పుడు పదవి కోసం రేవంత్ రెడ్డి మెప్పుకోసం ఇలాంటి వ్యాఖ్యలు మా నాయకుడి మీద చేస్తే నిన్ను బయట కూడా తిరుగనీయకుండా చేస్తారు మా భారతీయ జనతా పార్టీ సైనికులు. ఖబర్దార్ జగ్గారెడ్డి అని హెచ్చరించారు. మరోపక్క దేశమంతా యుద్ధం వైపు చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి మణుల కోసం ఏర్పాట్లు చేస్తున్నది. కానీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కాంగ్రెస్ పార్టీ ధ్వంసం చేస్తూ వారి పొట్ట గొడుతూ వారి ఉపాధిని సర్వనాశనం చేస్తున్నది. ఈ కాంగ్రెస్ పార్టీ వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇలాంటి పనులను ప్రోత్సహించరాదు. మరియు స్థానిక మంత్రి పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఏ మంత్రం చలనం లేకుండా నియోజకవర్గంలో పట్టించుకోకుండా మంత్రి పదవిని, పోలీస్ బలగాలని ఉపయోగించుకుంటూ వారి సొంత పనులకు వాడుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఆరూరి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు కొరబోయిన రాజ యాదవ్, మంద ఐలయ్య, నరహరి వేణుగోపాల్ రెడ్డి, వంగాల సమ్మిరెడ్డి, కాళి ప్రసాద్, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, మల్లాడి తిరుపతి రెడ్డి, అల్లం నాగరాజు, తాబేటి వెంకట్ గౌడ్ తదితర బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాలను కలిగి ఉండాలి

**- శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి - అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 15, ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లాలో జరుగుతున్నటు వంటి ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం రోజు సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసము శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వము బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి యొక్క అవసరము ఎలా ఉందని , వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనము సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితము, ఆంగ్లము ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**కోడకండ్ల రూరల్, మే 15(ప్రజా జ్యోతి) :** కొడకండ్ల మండలం రమే శ్వరం తండాకు చెందిన మాజీ సర్పంచ్ లాలు నాయిక్ తల్లీ మాలోత్ ఝూంకి ఇటీవల అనారో గ్యంతో మరణించగా గురువారం ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబలను పరామర్శించి, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన పొన్నం బిక్షపతి గౌడ్

**- బహుజనుల రాజకీయ చైతన్యాన్నిఅడ్డుకోలేరు**



**టేకుమట్ల మే 15 ప్రజాజ్యోతి న్యూస్ :** జయశంకర్ జిల్లాలో కాలేశ్వరంలో సర స్వతి పుష్కరాలకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ముందస్తు అక్రమ అరెస్టులను చేయడం సిగ్గుచేటు అని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి,జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య,వైద్యం,ఆరోగ్యం ప్రజల యొక్క కనీస అవసరాలను మర్చిపోయి అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలను రైతన్నలను ఆదుకోవడానికి సమయం లేని సీఎం రేవంత్ రెడ్డి కి ప్రపంచ అందగత్తెల కోసం సమయం ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆన్నారు.సరస్వతి పుష్కరాలకు కోట్ల రూపాయలతో అగ మేఘాల మీద పుష్కరాలు నిర్వహిస్తూ భక్తులకు సౌకర్యాలకు పూర్తిస్థాయిలో నిర్మాణాలు కాకపోగా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం





**దామెర, మే 15 (ప్రజాజ్యోతి) :** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురువారం లాదెళ్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్బంగా చైర్మన్ మరియు పాలకవర్గం మాట్లాడుతూ.. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 100 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్‌రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ. గంగాధర్, కే జగదీశ్వర్, శ్రీకాంత్, నర్సింహ చారి, పోషాలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే చల్లాకు ఆహ్వానం



**దామెర, మే 15 (ప్రజాజ్యోతి :** దర్గా ఉర్సు ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే చల్లా కు దర్గా పెద్దలు ఆహ్వానం అందించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ శివారులోని హజ్రత్ సైలాని బాబా దర్గాలో ఈ నెల 21, 22 తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని హనుమకొండలోని వారి నివాసంలో నిర్వాహణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆమీర్ బాబా,అహ్మద్ బాబా, షేక్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణ శిబిరం





**భీమదేవరపల్లి మే 15 ప్రజాజ్యోతి :** కొత్తకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిర ఘనంగా ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి యం. సునీత రాణి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐఏయువైయస్ఏ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎస్పీ మాస్ట్రో ఆధ్వర్యంలో విద్యార్థులకు ధృవపత్రాలు అందించారు. శిబిర నిర్వహణలో సేవలందించిన సంస్థకు అభినందన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ బాషా, వంశీ, సుష్మా, ముంజాల శ్రీకాంత్, నోముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి రూరల్ మే15 (ప్రజాజ్యోతి) :** సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం భూపాలపల్లి కమలాపూర్ క్రాస్ రోడ్డులో అన్నదాన అన్నదాన శిబిరాన్ని న్ని ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్ దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు 15 నుండి 26వ తేదీ వరకు ఉచిత అన్నదానం నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజూ రెండు వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు చేశామని వివరించారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతీరోజూ రెండు, మూడు రకాల కర్రీస్, ఒక వడతో పాటు మజ్జిగతో కూడిన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడున్న భక్తులతో పాటు అధికారులతో భోజనం చేసి అన్నదాతలను ఎమ్మెల్యే అభినందించారు.

# మృతుడికుటుంబాన్ని పరామర్శించిన గాజర్ల అశోక్ గౌడ్



**టేకుమట్ల మే 15 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన చెట్టి దామోదర్ ఎస్సై తండ్రి చెట్టి రాజేశం ఇటీవల మరణించినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దసారపు సదానందం, బొల్లపల్లి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలిసిన మార్కెట్ నూతన వర్తక సంఘం సభ్యులు



**వరంగల్ సిటీ, మే 15 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ అటవీ శాఖ మాత్యులు కొండా సురేఖను లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం నగరంలోని కృష్ణ కాలేజ్ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కొండా సురేఖను ఇటీవల నూతనంగా ఎన్నికైన వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం కార్యవర్గం, వ్యాపారస్తులు మర్యాదపూర్వకముగా కలిసి బోకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి, మార్కెట్లో ఉన్న కమీషను హోల్ సేల్, రిటైల్, చిరు వ్యాపారులతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగాలని నూతన కార్యవర్గానికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గులాం మున్న, కోశాధికారి మల్లూరి బాబురావు, ఉపాధ్యక్షులు కాసర్ల రాజు, పిన్న మల్లేశం, దామరకొండ కరుణాకర్, బత్తుల నవీన్, సహాయ కార్యదర్శి చుక్క రవీందర్, పార్ష వీరన్న, బొత్త చందర్, సహకోశాధికారి పిన్నా రాజేష్, శాతరాసి నాగరాజు, కోరబోయిన రాజేష్, గౌరవ అధ్యక్షులు కార్పోరేటర్ చింతాకుల అనిల్, సునీల్, జారతి రమేష్, పార్ష గోపి, కర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నా అనుకున్నవాళ్ళను కాపాడుకుంటా - మాజీ మంత్రి ఎర్రబెల్లి



**కొడకండ్ల రూరల్, మే 15(ప్రజా జ్యోతి) :** మండలంలోని మొండ్రాయి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలేపు నాగయ్య సతీమణి ఊర్మిళ కి వరంగల్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో కిడ్నీ శస్త్ర చికిత్స జరగగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం వారి ఇంటి వెళ్లి ఊర్మిళ ను పరామర్శించి , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆగం అవుతున్న అన్నదాత

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, మే 15(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వనిర్లక్ష్య పాలన వల్ల అన్నదాత ఆగమవుతున్నాడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పడి 18నెలల కాలంలో తీసుకున్న ప్రతి నిర్ణయం రైతులకు శాపాలుగా మారాయని అన్నారు. రైతుబంధు రాకపోవడం, సకాలంలో రుణ మాఫీ కాకపోవడం, గిట్టుబాటు ధర లేక ఐకెపి సెంటర్ల లో పోసిన ధాన్యం అకాల వర్షాలకు తడిసి ఇబ్బందులు పడుతున్న పట్టించుకొనే నాథుడే లేడని ఎద్దేవ చేశారు. వానకాలం సీజన్ వారం రోజుల్లో రాబోతున్న కల్లం లో పోసిన యాసంగి ధాన్యం



ఇంతవరకు సగానికి పైగా కాంటాలు కాలేదనీ అన్నారు.బస్తాలు సరిపడా లేవు,లారీలు సరిగా రావు, మిల్లర్లు ఇష్టానుసారం కిలోల కొద్ది కటింగు లు పెట్టిన మాట్లాడే వారు లేరనీ మండిపడ్డారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 10రోజులు దాటినా కొంత మంది రైతులకు బ్యాంకులో డబ్బులు జమకాలేదనీ అన్నారు.ఇలాంటి ఆగమ్య గొచరమైన పరిస్థితిలో కల్లాల వద్దే కొంత మంది అనారోగ్యంతో. కొంతమంది నిరాశ తో చనిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.ఏఒక్క పథకం కూడా ప్రజలకు సంపూర్ణంగా అమలు చెయలేదు సరికదా ప్రతిపక్ష నాయకులు అడిగితే కేసులు పెట్టడం,బూతులు తిట్టడం లాంటి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉన్న మంత్రులు,ఎమ్మెల్యేలు ఎంపీలు లు పబ్బం గడుపుతున్నారని అన్నారు.. ఇలాంటి ప్రభుత్వానికి,పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తగిన శాస్తి అన్నారు. ఈ సమావేశం లో గోపగాని శ్రీను,బొంకూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించాలి

**రామన్నపేట, మే15 ( ప్రజా జ్యోతి)** విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని సాధించాలని




మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో ఔడోర్, ఇండోర్ క్రీడలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, కరాటే లాంటి తదితర విభాగాల్లో నిపుణులతో శిక్షణ ఇవ్వనున్నట్లు, ఈనెల 15 నుండి 31 వరకు ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు జ్యోతి తెలిపారు. ఈ క్రీడా శిబిరంలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడా శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు చారి, మజీద్, కరాటే సీనియర్ కోచ్ అప్పం చెన్నకేశవర్, ఇన్స్ట్రక్టర్ తెల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా కళ్లెం ధర్మనీల

**రామన్నపేట మే 15 (ప్రజాజ్యోతి)** యాదాద్రి జిల్లా ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ అధ్యక్షురాలుగా సేవలు అందిస్తున్న



రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కళ్లెం ధర్మనీలను తన సేవలను గుర్తించి ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్‌హా కళ్లెం ధర్మనీలను ఆర్టీఐ రక్షక్ మహిళ శిశు రక్షణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. ధర్మనీల మాట్లాడుతూ మహిళల హక్కులు శిశు రక్షణ విషయంలో ఈ చట్టం ను ఉపయోగించి విద్య, ఆరోగ్యం వారికి పక్క అమలు జరిగేలా చూస్తూ అలాగే సమాచార హక్కు చట్టంను అమలుకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ నావంతు బాధ్యతగా సంస్థ బలోపేతంకై కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సిపిఐ జాతీయ నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన దామరచర్ల నాయకులు

**దామరచర్ల, మే 15,( ప్రజాజ్యోతి ):** భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) ని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కంకణ బద్ధులై కదలాలని, ప్రజల సమస్యల ను నిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సిపిఐ జాతీయ నేత కే.నారాయణ,రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు స్వతంత్ర సమరయోధురాలు హుజూర్నగర్ లో జరిగిన పశ్య కన్నమ్మ సంతాప సభకు హాజరైన వారిని దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా నాయకురాళ్లు ధీరావత్ శాంత,ధీరావత్ జ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా తమ వంతు కృషి చేయాలని వారిని కోరారు.



# కాల్చితే కాలుష్యం..

## కలియదున్నితే భూసారం



- పంట పొలాల్లో కొయ్యలను కాల్చేస్తే వాయు కాలుష్యం
- నశిస్తున్న సూక్ష్మజీవులు, పోషకాలు
- కాల్చవద్దంటున్న వ్యవసాయ శాఖ అధికారులు

**తుంగతుర్తి, మే 15,(ప్రజా జ్యోతి):** మండలంలో వానాకాలం యాసంగి కోతలు పూర్తవగా, రైతులు వానకాలం



సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో యాసంగి పంటను కోశాక వెంటనే వరి కొయ్యలను, మిగిలిన గడ్డిని రైతులు తగుల బెడుతున్నారు. దీంతో పొలంలో కీటకాలు, వ్యాధి కారక సూక్ష్మజీవులు నశింపజేయవచ్చు అనేది రైతుల అభిప్రాయంగా ఉన్నది. కానీ వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడడమే గాక భూసారాన్ని వృద్ధి చేసేందుకు ఉపయోగపడే పదార్థాలు నశించి పోతాయని, వాటిని కాల్చకుండా భూమిలోనే కలియదున్నితే మంచి ఫలితాలు పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

### కాల్చడం వల్ల నష్టాలు..

నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు ఆవిరైపోతాయి. తద్వారా భవిష్యత్ పంటల కోసం అందుబాటులో ఉండవు. వాయు కాలుష్యం.. కాల్చడం వల్ల వాయు మాలిన్యం ఏర్పడి ఊపిరితిత్తుల సమస్యలకు దారి తీస్తుంది. కీటకాల పెరుగుదల... తగలబడకుండా ఉన్న అవశేషాలు, కీటకాలు వ్యాధులకు నివాసాలుగా మారతాయి. జీవ వైవిధ్యం తగ్గడం.. మట్టిలోని సూక్ష్మజీవాలు దెబ్బతిని భూమి సంతులనం కోల్పోతుంది. నీటి నిల్వ తగ్గడం.. కాల్చడం వల్ల మట్టిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి భవిష్యత్ పంటలకు ఎక్కువ నీటి అవసరం ఉంటుంది.

### కలియదున్నితే లాభాలు..

వరి అవశేషాలను కాల్చకుండా పున:సంస్కరణలు చేసుకోవడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగు పడేలా, పర్యావరణ పరిరక్షణ ఉండేలా చేస్తోంది. వరి గడ్డి పెరిగేందుకు నత్రజని, భాస్వరం, పొటాష్, సూక్ష్మ పోషకాలను తీసుకుంటుంది. తిరిగి ఈ కొయ్యలను నేలలో కలపడం ద్వారా సేంద్రియ పదార్థాలుగా మారి భూసారాన్ని పెంచుతాయి. వరి కోసిన వెంటనే మిగిలిన తేమను ఉపయోగించుకుని దున్నడం వల్ల వరి అవశేషాలు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇలా చేయడం వల్ల నేలలో పగుళ్ల రావడం, తేమ ఆవిరి కావడం తగ్గుతోంది. వర్షపు నీరు నేలలోకి ఇంకిపోవడం ద్వారా నేల కోతను అరికట్టవచ్చు. నాట్లు వేసేందుకు ముందు దమ్ము వేసేటప్పుడు ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ వేయడం వల్ల కొయ్యలు తొందరగా కుళ్లి సేంద్రియ పదార్థాలుగా మారుతాయి. దీంతో దిగుబడి సైతం 5 నుంచి 10 శాతం పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

### కాల్చడం వల్ల నష్టాలు.: మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ

వరి అవశేషాలను కాల్చడం వల్ల అనేక నష్టాలు ఉన్నాయి. నేలలో ఉన్న పోషకాలు ఆవిరైపోతాయి. వాయు కాలుష్యం ఏర్పడుతోంది. జీవవైవిధ్యం, నీటి నిల్వలు తగ్గిపోతాయి. భూమి వేడెక్కడానికి ప్రధాన కారణమైన కార్బన్ డై ఆక్సైడ్ సాంద్రత తగ్గించాలన్నా, నేలలో కర్బన శాతం పెరగాలన్నా వ్యవసాయ వ్యర్థాలను తిరిగి నేలకే చేర్చడం ఉత్తమమైన పద్ధతి. ఇకపోతే వరి అవశేషాలను కాల్చకుండా కంపోస్టు తయారీలో ఉపయోగించుకోవచ్చు. పశువుల మేతకు వాడుకోవచ్చు. వరి కొయ్యలను కాల్చవద్దని, తద్వారా పర్యావరణం, భూసారానికి హాని కలుగుతుంది.

## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగులసంక్షేమ సంఘం జెండావిష్కరణ

**రామన్నపేట మే 15 ప్రజా జ్యోతి.** రామన్నపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో తెలంగాణ



రాష్ట్ర విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహా బైక్ ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహొ సంఘం రాష్ట్ర అధ్యక్షులుహొసరి శ్యామ్ మనోహర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రమేష్ మేడి ముఖ్య అతిథులుగా పాల్గొనిహొ రాష్ట్ర అధ్యక్షులుహొ ఆవిష్కరణ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చింతపల్లి సూర్య నారాయణ అధ్యక్షతన జేపీ గార్డెన్ లో జరిగిన సమావేశంలో వారుహొమాట్లాడుతూహొభారత దేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి డా బి. ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు.

ప్రతి మానవుడు ఒక మహోత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఈనాడు మానవుడు ఎన్నో విజయాలను సాదించగలుగుతున్నాడు.

మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదు. నిమ్న జాతీయులు నేదు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాల్సి వుంది మన విజయం మన సంఘటిత శక్తి పైనే ఆధారపడి ఉ





న్నదని అని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే .చంద్రయ్య, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె. రవీందర్, కంపెనీ అధ్యక్షులు పి ఆనంద్ బాబు, కంపెనీ ప్రధాన కార్యదర్శి జి .బిచ్చపల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, అడిషనల్ సెక్రెటరీ సోములు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్ .సుధీర్ కుమార్, ఎస్ ఏ ఓ కె. హరీష్ కుమార్, డి ఈ చౌటుప్పల్ డి ఎస్ మల్లికార్జున గౌడ్,డిఈ భువనగిరి ఎస్. వెంకటేశ్వర్లు, రీజినల్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, రీజినల్ సెక్రెటరీ బొట్ల రాజేశ్వర్, డివిజన్ సెక్రెటరీ ముత్యాల బిక్షపతి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. జంగయ్య, వంగల మల్లేశం, శ్రీనివాస్, దుర్గయ్య, కె. నరసింహ, ఎం. లింగం, కే. కృష్ణవేణి, డి .అశోక్, చుక్క భాస్కర్, కే .సైదులు, డి .అశోక్ కుమార్, బి.కిరణ్, ఈ శ్రీనివాస్ ,డి .బాబు, ఎం. శిరీష ,తదితరులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న 26 వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

### విప్లవ ద్రోహి సిద్దేశ్వర్ మారోజు వీరన్న స్థూపాన్ని తాకడానికి వీల్లేదు

### కామ్రేడ్ వీరన్న ఆశయాలను కొనసాగిస్తాం

### సిపియు ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న

**తుంగతుర్తి, మే 15,(ప్రజా జ్యోతి):** నేడు కరివిరాల కొత్తగూడెం గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ మారోజు వీరన్న 26 వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపియు ఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని మారోజు వీరన్న స్వస్థలం కొత్తగూడెం గ్రామంలో ఆయన స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు చేతుల మీదుగా కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...ఇండియా విప్లవోద్యమ రథసారథి కుల వర్గ జమిలి పోరాట సృష్టికర్త సిపియుఎస్ఐ పార్టీ స్థాపకుడు మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతిని రెండు తెలుగు రాష్ట్రాలలో 145 మంది అమరుల వారసత్వంలో భాగంగా వాళ్ళ పోరాట స్ఫూర్తిని మదిలో నింపుకొని మా వాడలో మా రాజ్యం లక్ష్య సాధనలో భాగంగా అన్ని జిల్లాలలో గ్రామ గ్రామాలలో ఈనెల 16 నుండి మే 31 వరకు అమరవీరుల వర్ధంతి సభలు బహిరంగ సభలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. విప్లవ ద్రోహి సిద్దేశ్వర్ కామ్రేడ్ మారోజు వీరన్న స్థూపాన్ని తాకడానికి వీల్లేదని మండిపడ్డారు.100 సంవత్సరాల కమ్యూనిస్టు విప్ల ఉద్యమాలకు జేజేలు పలుకుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ ఇండియాలో తిష్ట వేసి నిచ్చలమెట్ల హెచ్చుతగ్గులు వ్యవస్థ నిర్మాణమై ప్రజలను నిట్ట నిలువున కులాలుగా చీల్చి అగ్రకుల బ్రాహ్మణీయ అణిచివేత దోపిడి కొనసాగిస్తున్న తీరును మనము చూస్తున్నామని అన్నారు.ఈ రుగ్మతులను రూపుమాపేందుకై కామ్రేడ్ మారోజు వీరన్న కుల వర్గ జంట జమిలి పోరాట పలకంపై దళిత బహుజన జనత విప్లవ కార్యక్రమాన్ని ఆచరణాత్మకంగా కొనసాగించాడని తెలిపారు. కులాలు, జాతులు, తెగల మత మైనార్టీల స్త్రీల వారి కుల జనాభా దామాషా ప్రకారం మేమెంత మందిమో మాకంత వాటా అదే సామాజిక సమానత్వ బాటని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని కొనియాడారు. మార్క్సిజం సృజనాత్మకతను వెలికి తీసి పూలే అంబేద్కర్ సానుకూల దృక్పథాన్ని జోడించి కుల వర్గ జంట పోరాట తంథానూ రూపొందించాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సి పి యూ ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మట్టపల్లి లింగయ్య,జిల్లా కమిటీ సభ్యులు మట్టపల్లి యాదయ్య, కొండ శ్రీను, తెలంగాణ ఉద్యమకారులు సిపియూఎస్ఐ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల చెంత... సమస్యల చింత తీర్చేలా కృషి...!

### గ్రామాల అభివృద్ధిలో సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలి..!

### వాడపల్లి గ్రామ సభలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**దామరచర్ల, మే 15,( ప్రజాజ్యోతి ):** ప్రజా పాలనలో తమ సమస్యలు విన్నవించుకోనేందుకు ప్రజలు కార్యాలయాలలో అధికారుల చుట్టు తిరగాల్సిన అవసరం లేదు... అధికారులని మీ దగ్గరికే తీసుకు వచ్చాను సమస్యలు ఏంటో చెప్పండి అని గ్రామస్తులను కోరారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ). గురువారం దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామంలో పలు శాఖల అధికారులు, అంబుజా (పెన్నా) ఇండియా సిమెంట్స్ పరిశ్రమలకు చెందిన సిబ్బంది తో కలిసి గ్రామ సభ ఏర్పాటు చేశారు. అంతకుముందు గ్రామంలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యల పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెంతనే కృష్ణానది ఉన్నా తాగునీటి





ఇబ్బందులు ఉన్నాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ప్రఖ్యాతిగాంచిన ఆలయాల వద్ద సౌకర్యాల లేమి ఉందంటూ ప్రజలు తెలిపారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా వెంటనే చర్యలు చేపట్టాలంటూ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. గ్రామంలో కృష్ణ - మూసీ నదుల సంగమంలో వెలసిన ప్రఖ్యాత దేవాలయాలు శ్రీ మీనాక్షి ఆగస్త్యేశ్వర స్వామి , శ్రీ లక్ష్మీనరసింహస్వామి, గంగమ్మ తల్లి దేవాలయాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మట్టి పోయించి లెవెల్ చేయాలని, భక్తులకు అదనపు షెడ్లు, వాహనాల పార్కింగ్ కోసం సౌకర్యాలను మెరుగుపరిచేందుకు సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సహకారమందించి కృషి చేయాలన్నారు.దీంతోపాటు ఆయా దేవాలయాల వద్ద పేదల కోసం కళ్యాణమండపాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల భాద్యులను కోరారు. గ్రామ అభివృద్ధిలో సమీప పరిశ్రమల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని అన్నారు. తమది పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమన్నారు. సమస్యలు తీర్చేందుకు నేరుగా ఎమ్మెల్యే తమ గ్రామానికి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు పొదిల శ్రీనివాస్, కొందుటి సిద్దయ్య, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, దుర్గ, ఆనంద్ , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సాయిబాబా సన్నిధిలో ప్రత్యేక పూజలు

**కోదాడ టౌన్, మే 15 (ప్రజాజ్యోతి):** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా సన్నిధిలో చైర్మన్ నల్లా ఏటి నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు..



ప్రతి గురువారం దాతల సహకారం అన్నదానాలు,విశేష పూజలు, జరుగుతున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు సాయి శర్మ, ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ ముంద్ర రామారావు, మాజీ వార్డు నెంబర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం పంటను
# త్వరితగతిన తూకం వేసి మిల్లులకు తరలించాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 15. గురువారం సదాశివ నగర్ మండలం అడ్లూర ఎల్లారెడ్డి పాక్స్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి ధాన్యం సేకరణ త్వరగా చేపట్టాలని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు టార్పాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం ను త్వరగా తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ సదాశివ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, ఎంపీడీఓ సంతోష్ కుమార్, తహసీల్దార్ గంగాసాగర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మేక మృతి



నాగిరెడ్డిపేట్,మే15(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని జానకంపల్లి గ్రామానికి చెందిన చిన్నన్న అంజయ్య కు చెందిన మేక జలాల్ పూర్ గ్రామ శివారులో పంట భూముల మధ్య విద్యుత్ షాకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.జక్రి జానకంపల్లి గ్రామానికి చెందిన చిన్నన అంజయ్య తన మేకలను మేత కోసం జలాల్ పూర్ గ్రామ శివారులోకి తీసుకువెళ్లారు.అయితే బుధవారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షం వల్ల విద్యుత్ స్తంభంపై నుండి విద్యుత్ తీగలు తెగి కింద ఉండడంతో అట్టి తీగకు విద్యుత్ సరఫరా ఉండడంతో అటు వైపుగా వెళ్లిన మేక విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఈ మేక విలువ రూ.10వేలు ఉంటుందన్నారు.అయితే ఆ సమయంలో విద్యుత్ వైర్ పడిన చోటికి మేకల యజమాని అంజయ్య వెళ్లక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా గాలివాన వల్ల విద్యుత్ వైర్ కింద పడిపోయినప్పటికి,విద్యుత్ సిబ్బంది కిందపడిన వైర్ ను సరిచేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని,విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు అంజయ్య కోరారు.

# తల్లి కొడుకుతో ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య



నిజాంసాగర్ మే 15 ప్రజాజ్యోతి తల్లి కొడుకుతో ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజాంసాగర్ ప్రాజెక్టులో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలంలోని మునిగే పల్లి గ్రామానికి చెందిన ప్రమీల (30) కొడుకు అక్షయ్ (8) ఇంట్లో బ్యాంకుకు వెళ్లి వస్తామని చెప్పి నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు భర్త సాయిలు గత 20 రోజుల కిందట అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందారు. అప్పటినుండి మనస్తాపానికి గురైన ఆమె కుమారుడితో కలిసి నిజాంసాగర్ ప్రాజెక్టు 20 గేట్ల వద్ద నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు కుమారుడు అక్షయ్ కూతురు నిహారిక ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైతుల నుండి ధాన్యాన్ని
# తొందరగా సేకరించాలని కలెక్టర్ ఆదేశం

కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి మే 15: 2024-25 రబీ సీజన్లో కామారెడ్డి జిల్లాలో 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మొత్తం రూ.735 కోట్ల విలువైన ధాన్యాన్ని 58,655 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానంలో ఉందన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. గతేడాది కంటే ఈసారి కొనుగోలు 40 శాతం అధికమైందని వివరించారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





రామారెడ్డి మే 15 (ప్రజా జ్యోతి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం టి.అడ్లూర్ ఎల్లారెడ్డి పరిధి లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అయిన అడ్లూర్ ఎల్లారెడ్డి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేయడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల నిర్వాహకులతో అక్కడ ఉన్న రైతులతో కేంద్రం లో గల వరి ధాన్యం తూకం గురించి వాకబు చేసినారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మ్యాచర్ వచ్చిన వరి ధాన్యమును వెంట వెంటనే తూకం చేయాలని పిపిసి ఇన్చార్జిలకు సూచించినారు.అకాల వర్షాలు అనుకోకుండా వస్తున్నందున ధాన్యాన్ని తొందరగా తూకం చేసి రైస్ మిల్లుకు వెంటనే పంపాలని, అలాగే రైతులను ముందుగానే అప్రమత్తం చేసి వారి వరి ధాన్యం కుప్పలను అకాల వర్షం నుండి కాపాడ కొనుటకు టార్పాలిన్స్ కప్పుకొనే విధముగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తూకం చేసిన బస్తాలను సొసైటీ నిర్వాహకులు వర్షాల భారీ నుండి భద్రపరచు కోవాలని తెలియజేశారు. అలాగే త్వరితగతిన ట్యాబ్ లో రైతుల వివరాలు నమోదు చేసి వారి వారి అకౌంట్లో తొందరగా డబ్బులు జమ అయ్యే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు, జిల్లా సహకార అధికారి రామమోహన్ , డిఎం, డి సి ఎస్ ఓ, డిటిసిఎస్, సంఘ అధ్యక్షులు సదాశివరెడ్డి, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, ఏఈవో కళ్యాణి, రైతులు, కార్యదర్శి భైరయ్య, సిబ్బంది నవీన్, గంగరాజు, లింగమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని కార్మికుల ఆందోళన



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 15 విధుల్లోకి తీసుకోవాలని టోల్ ప్లాజా కార్మికులు గురువారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బిక్కనూర్ మండలంలోని టోల్ ప్లాజాలో పని చేస్తున్న పలువురి కార్మికులను యాజమాన్యం ఇటీవల తొలగించింది. దీంతో వారు కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఎలాంటి కారణం లేకుండా తమను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## బాన్సువాడ యువనేత కూనింటి రామ్ జన్మదిన వేడుకలు





ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 15 కూనింటి రాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మిత్ర బృందం. ఈ సందర్భంగా వారు పేదలకు ఉచితంగా దుప్పట్లని మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నా జన్మదినం ప్రజలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో వారి మిత్రులు రాజాసింగ్ అశ్విన్ నాంపల్లి శ్యామ్ వినోద్ విశాల్ నటరాజ్ అజయ్ నితిన్ మైకేల్ శివ లు తదితరులు పాల్గొన్నారు.

# మూడు తులాల బంగారం చోరీ




కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 15 కత్తితో దాడి చేసి బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన విషయం తెలిసిందే. పోలీసుల వివరాలిలా.. కృష్ణారెడ్డి తన వాహనంలో %స%మ నుంచి ప్లాస్టిక్ గ్లాసులను బిచ్కుందకు చేర్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా నిద్రపోవడానికి పిట్లం మండలంలోని ధర్మారం టోల్ గేట్ వద్ద వాహనం ఆపారు. ఇంతలో గుర్తు తెలియని ముగ్గురు కృష్ణారెడ్డిపై కత్తితో దాడి చేసి మూడు తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్
## పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 15. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ ఈ మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజీలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజ్ కి తీసుకువెళ్ళడానికి ఆదేశించారు ఈ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

## బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్,
# మండలల్లోఇష్ట రాజ్యాంగ వెలుస్తున్న ప్రైవేటు బడులు
### - విద్యార్థి సంఘం నాయకుడు పుట్ట భాస్కర్



ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 15 ప్రభుత్వవిద్యాశాఖ అధికారులు ఎలాంటి అనుమతులు అవసరం లేదు నిబంధనలు వర్తించవు అరకొర భవనం ఉంటే చాలు ఆట స్థలం తో పని లేదుగుర్తింపు పొందిన విద్యాసంస్థల పేరు చెబుతూ ప్రచారం తో విద్యార్థుల తల్లిదండ్రులను బోల్తా కొట్టిస్తున్న యాజమాన్యాలు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి %స% టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడు పుట్ట భాస్కర్ నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రైవేటు విద్యాసంస్థలు ప్రచారాన్ని ముమ్మరం చేసుకుంటూ ఉంటాయి అలాగే ప్రతి సంవత్సరం నూతనంగా విద్యాసంస్థలు కూడా ఒకటో రెండో ఏర్పడుతూ ఉంటాయి. కానీ ఈ సారి ఏకంగానాలుగు నుంచి ఐదు విద్యాసంస్థలు ఏర్పడ్డాయని ఇందులో కేవలం రెండు మాత్రమే ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాయి మిగతావి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండానే వాటి యొక్క పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడం కోసం ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయన్నారు ముఖ్యంగా కొన్ని పాఠశాలలైతే బాన్సువాడలో పెద్ద విద్యాసంస్థల పేర్లు పెట్టుకుని హైదరాబాదులో ఉన్నటువంటి పాఠశాలలకు అనుబంధ సంస్థలను చెప్పుకుంటూ విద్యార్థులని వారి పాఠశాలలో చేర్పుకోవడానికి ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి నిజానికి ఈ పాఠశాలకి అసలు ఇప్పటివరకు అనుమతులు కూడా రాలేదు... మరోవిద్య సంస్థకి ఇప్పటికే కొనసాగిస్తున్న బాలాజీ ఐటిఐ కళాశాల భవనాన్ని చూపించి అనుమతులను పొందారు... ఎలాంటి సొంత భవనం లేకుండా వీరికి అనుమతులు ఎలా వచ్చాయో విద్యాశాఖ అధికారులు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు నసుల్లాబాద్ మరియు బీర్కూర్ ఒక పాఠశాల పాతదానిపైనే పేరు మార్చి నూతన పాఠశాల పేరు చెప్పుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు...! ఇంత జరుగుతున్నా విద్యాశాఖ మండల అధికారులు మా దృష్టికి రాలేదంటూ చూస్తూ వుండి పోతున్నారు. ఎలాంటి అనుమతులు పొందని పాఠశాలల్లో విద్యార్థులు చదువుకుంటే భవిష్యత్తులో విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతాయి... ఉద్యోగం విషయంలో ఇప్పటివరకు అలా అనుమతులు లేని పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలకి దూరం కావాల్సి వస్తుంది.. ఇప్పటికీ ఇక నైన విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారి పిల్లలని పాఠశాల్లో చేర్పించే ముందు ఆ విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందినవా లేదా అని ఒకసారి చూసుకొని వారి పిల్లలని ఆ పాఠశాలలో చేర్పించవలసిందిగా %బీసీ ఒ%బీసీసంఘం తరఫున తెలుపుతున్న తెలుపుతున్నామన్నారు... ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు పొందని పాఠశాలల పైన జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆదర్శ 'గిరి' జన నేత భీంబర్ డియోరి..!
### - మే 16 భీంబర్ డియోరి జయంతి
### - గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత





రామారెడ్డి మే 15 (ప్రజా జ్యోతి) 75 ఏళ్ల స్వాతంత్ర్య మహోత్సవాల వేళ మన దేశ నాయకుల సేవాభావాన్ని మననం చేసుకోవడం అనివార్యం. ఈశాన్య భారత దేశంలో జననేతగా పేరుగాంచిన రాజకీయ చతురతుడు భీంబర్ డియోరీ. ఆయన 1903, మే 16న అస్సాం లోని శివసాగర్ జిల్లాలోని పనిదిహింగ్ గ్రామంలో గోదారం డియోరీ, బజోతి డియోరీ దంపతులకు జన్మించారు.

**ఆయన పోరాటాలు: ...!**

స్వాతంత్య్ర సమరయోధుడైన ఈయన అస్సోంను తూర్పు పాకిస్తాన్ లో విలీనం చేసే ప్రయత్నాలను విఫలం చేసిన జన నాయకుడు. బాల్యం నుండి తెలివైన విద్యార్థి. తనకు ఆసక్తి గల న్యాయవాది పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు. మంగోలాయిడ్ జాతికి చెందిన సాధారణ గిరిజన యువకుడైన భీంబర్ అస్సాం సివిల్ పరీక్షల్లో ప్రథమస్థానం సంపాదించారు. కానీ ఈయన గిరిజనుడైనందున బ్రిటిష్ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించింది. పట్టుదలతో ఆయన డిబ్రుగర్ లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. భీంబర్ స్వదేశీ వర్గాలను ఉద్ధరించడంలో, అస్సాం ప్రయోజనాలను పరిరక్షించడంలోనూ కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి ఫలితంగా అస్సాం విధాన సభలో గిరిజనుల కొరకు 5 స్థానాలు రిజర్వు చేయబడ్డాయి.

భీంబర్ వృత్తి రీత్యా సమర్థవంతమైన న్యాయవాది. ఆయన విలాసవంతమైన నగర జీవితాన్ని అనుభవించే అవకాశం ఉన్నప్పటికీ, స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి గిరిజన వర్గాల స్వతంత్రం కోసం పని చేయాలని నిర్ణయించుకున్నారు. అతను తన ప్రజల కోసం, భూమి కోసం పోరాటం చేసిన వారికి భూ ఆధారాన్ని అందజేయడానికి 1933 లో 'అస్సాం బ్యాక్ వర్డ్ ప్లెయిన్స్ ట్రైబల్ లీగ్' ని స్థాపించి దాని వ్యవస్థాపక జనరల్ సెక్రటరీగా పని చేశారు. 1941, జూన్ 18 న వివిధ విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాలలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులను జనరల్ డైనింగ్ హాల్లో అనుమతించవలని పోరాడారు.

**అస్సాం ను కాపాడి స్వాతంత్ర్యం అతని రక్తంలో..!**

ఉంది. అతని హృదయం, మనస్సు, దూరదృష్టి తోటి గిరిజనుల భవిష్యత్తును అర్థం చేసుకోవడానికి అతనికి సహాయపడింది. ఆక్రమణకు వ్యతిరేకంగా స్వేచ్ఛ, ప్రత్యేక మాతృభూమి కోసం 1945, మార్చి 21 - 23 మధ్య 'భాసీ దర్బార్ హాల్ తీర్మానాలు' ఏర్పాటు చేశారు. చేశారు. ఈ తీర్మానాలలో వివిధ గిరిజన తెగలకు చెందిన స్థానిక నాయకులు స్వతంత్ర మాతృభూమిని పునరుద్ధరించాలని నిర్ణయించుకున్నారు. ఆయన దృష్టి ఎల్లవేళలా అట్టడుగు వర్గాల సంక్షేమంపై ఉండేది. భీంబర్ కారణంగానే గిరిజన సమాజం సంఘటితమైనదని చెప్పవచ్చు. అస్సాంను పాకిస్తాన్ లో విలీనం చేయాలనే సాదుల్లా నిగూఢమైన ఉద్దేశానికి భీంబర్ వ్యతిరేకం. ఈయన అస్సాంలో ముస్లిం చొరబాట్లను, దాని వల్ల వచ్చే పరిణామాలను ముందుగానే పసిగట్టారు. 1947లో భారత్ పాక్ మధ్య బ్రిటిషు వారు రేఖ గీశారు. ఆ ముళ్లతీగ ప్రజల రక్తంతో ఎర్రబడింది. లక్షలాది మంది విధి మార్చబడింది. ఒక కాగితంపై ఒక గీతతో చాలా మంది బతుకులు నాశనం చేయబడ్డాయి. ఈ పరిస్థితిలో అస్సాం తో పాటు దేశ భవిష్యత్తుకు కూడా పెను ప్రమాదం ఏర్పడింది. బ్రిటిష్ వైస్రాయ్ అస్సాంను పాకిస్తాన్లో చేర్చాలనే ప్రణాళికను రచించారు. భీంబర్ ఈ కుట్రలను తిప్పికొట్టారు. భీంబర్ తన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ బ్రిటిష్ అధికారాన్ని సవాలు చేశారు. దౌత్య వ్యూహాల ద్వారా అస్సాం భారతదేశంలో భాగంగా ఉండేలా కాపాడుకున్నారు. అతని జట్టు కృషితో అస్సాం 'ప్రావిన్స్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియా' లో చేర్చబడింది.

**గిరిజనుల్లో అత్యంత సమర్థుడైన వ్యక్తిగా...!**

పరిగణించబడుతున్న భీంబర్ డియోరిని రాజ్యాంగ సభలో నియమించాలని కాంగ్రెస్ నాయకులను అభ్యర్థించారు. కానీ అది నెరవేరలేదు. దానికి బదులుగా 1946, జులై 8న అస్సాం ప్రభుత్వంలో అటవీ, కార్మిక శాఖ మంత్రిగా నియమించబడ్డారు. స్వాతంత్ర్య పోరాటంలో భీంబర్ పాల్గొనడం స్పష్టంగా కనిపించడం కంటే అత్యంత ప్రభావవంతమైన పని చేశారు అని చెప్పవచ్చు. ఎందుకంటే అతను సరైన స్ఫూర్తితో స్వరాజ్ ని స్వీకరించడానికి ప్రజలను సన్నద్ధం చేయడంలో అవిరళంగా కృషి చేశారు. ఆ విధంగా సమాజహిత, దేశ హిత కారకమైన పనులన్నీ ఆయన తన 44 సంవత్సరాల వయస్సులోనే చేశారు. అస్సాం ప్రజల హృదయాల్లో భీంబర్ డియోరి ఆదివాసీల నాయకుడిగానే గాక ఆదర్శ జననేతగా నిలిచిన ఆయన 1947 నవంబర్ 30న తనువు చాలించారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

- పల్లకి,రథంపై శ్రీ వేణుగోపాలస్వామి ఊరేగింపు
- హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,
- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,
- పలువురు ప్రముఖులు

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా వైభవోపేతంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు వివిధ రకాల రూపంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు అని తెలియగానే వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులు,భక్తులు పెద్ద ఎత్తున వచ్చి,స్వామివారిని దర్శించుకుంటారు.గురువారం నాడు బ్రహ్మోత్సవాల్లో భాగంగా పల్లకి తోపాటు,రథంపై శ్రీ వేణుగోపాల స్వామి వారిని ఊరేగింపుగా ప్రధాన వీధుల గుండా



తీసుకువెళ్లడం జరిగింది.అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.పల్లకి,రథంపై ఊరేగింపు కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,ఎంపీపీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు,శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు పి.సుధీర్ రెడ్డి,పులిమామిడి నవీన్



గుప్తా,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర వితరణ,మండల మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా,ఆధ్వర్యంలో వాటర్ బాటిల్ల వితరణ,ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బుద్ధుల బిక్షపతి,లాయక్,చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,గంగయ్య పల్లి పవన్ గుప్తా,సిల్వేరి ఆంజనేయులు,సిల్వేరి వీరేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు భావన గారి శ్రీనివాస్,మల్లవరం వెంకటరెడ్డి,మల్లవరం భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు కోదాస్ లక్ష్మి లక్ష్మి కుమార్,వంజరి రాహుల్, మొగుడంపల్లి ఆనంద్,డాక్టర్ నవీన్,జెసిబి పిట్ల సత్యనారాయణ,కోదాస్ స్వామి,శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెళ్లి అండగా టిఎంఆర్ ఫౌండేషన్

జహీరాబాద్, మే 15( ప్రజా జ్యోతి న్యూస్ )
పట్టణ పరిధిలోని పస్తాపూర్ గ్రామంలో టిఎంఆర్ ఫౌండేషన్ జహీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం తాళి మెట్టెలు



సమర్పించే కార్యక్రమం నిర్వ హించారు. టిఎంఆర్ జాతీయ అధ్యక్షులు పంతటి రాజు ఆదేశాల మేరకు జహీరాబాద్ టిఎంఆర్ అధ్యక్షులు జానారెడ్డి నూతన వధువు చాకలి శంకర్ అనితల కూతురి వివాహానికై తమ వంతు సహాయంగా తాళి మెట్టెలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు జానారెడ్డి మాట్లాడుతూ.. పేద మహిళలకు ఏదో విధంగా టిఎంఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చిట్టెంపల్లి బాలరాజ్ పాల్గొని వధువుకి ఆశీర్వదించి టిఎంఆర్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంజీవ్ కుమార్ అడ్వకేట్, టిఎంఆర్ ఫౌండేషన్ జహీరాబాద్ కమిటీ కార్యదర్శి ఎండి ఖలీల్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, సామాజిక కవి రామచంద్ర సూర్యవంశి, సంగప్ప పాటిల్, అనిత, శివాని రెడ్డి,శివకుమార్ అంజిరెడ్డి, నర్సింలు, కాంతన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం పోస్టాపీస్ లో జమ చేసిన నిధులు మాయం

- లభో దిబోమంటున్న బాధితులు
- పోస్టాపీస్ వద్ద ఆందోళన నిరసన
- న్యాయం చేయాలనీ పోలీసులను ఆశ్రయించిన భాదితులు

కొల్చారం (ప్రజాజ్యోతి)

పోస్టాపీస్ లో ఖాతాదారులు జమ నిధులు గోల్ మాల్ అయిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది.మండల కేంద్రమైన కొల్చారం లో గల పోస్టాపీస్ లో గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన వర్కల నాగమణి భర్త నర్సిములు నాలుగు విడతలుగా 5 లక్షలు సేవింగ్ బ్యాలెన్స్ రూపంలో జమ చేశారు. కాగా అసిస్టెంట్ పోస్ట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న కొత్త శేఖర్ కు నగదును 2021 లో అందజేశామని భాదిత



వర్కల నాగమణి నర్సిములు తెలిపారు. ప్రతి ఏటా అందించిన నగదు ను పాస్ బుక్ లో నమోదు చేశారు. అయితే హెడ్ ఆపీస్ లో అడిట్ ఉందని భాదితుల బుక్కులను శేఖర్ తీసుకెళ్లాడని ఆరోపించారు. అలాగే చాకలి ఆగమయ్య లక్ష రూపాయలు, నేరల్ల ఆశమ్మ 60 వేలు,వికలాంగుడు చౌరిగారి నవీన్ 36 వేలు, ర్యాగల్ల ఆనంద్ 26 వేలు, ర్యాగల్ల బాలమణి 10 వేలు, జమ చేసిన నిధులు వారి అకౌంట్ లలో మాయామయ్యాయి.ఇ విషయాన్నీ భాదితులు హెడ్ ఆఫిస్ దృష్టి కి తీసుకెళ్లారు.డబ్బులు జమచేసి నట్టు ఆధారాలు ఉంటే ఇవ్వండని ఉన్నతాధికారులు ప్రశ్నించగా మా దగ్గర ఆధారాలు లేకుండానే అడిట్ ఉందని గత మూడు నెలల క్రితం బుక్కులను తీసుకెళ్లారని భాదితులు అధికారులకు బాబులిచ్చారు. ఏమి చేయలేక భాదితులందరు పోస్టాపీస్ వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అగ్రహానికి గురైన భాదితులు అసిస్టెంట్ పోస్ట్ మెన్ కొత్త శేఖర్ ను గ్రామ పంచాయతీ వద్దకు రమ్మని పెద్దలు సమాచారం ఇచ్చారు. నేను వచ్చేది లేదని ఏదైనా ఎంక్వైరి శాఖ పరంగా చేసినప్పుడు వారికీ సమాధానమిస్తానని పోస్ట్ మెన్ శేఖర్ తెలిపి విది నిర్వహణ లో భాగంగా రంగంపేటకు వెళ్ళాడు.చేసేదేమిలేక భాదితులున్యాయం చేయాలంటూ పోలీసులను అశ్రాయించారు.జిల్లా ఉన్నతాదికారులు చొరవ తీసుకోని జమ చేసిన నిధులను స్వాహా చేసిన పోస్ట్ మెన్ పై చర్యలు తీసుకోని మాకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలనీ కోరుతున్నారు. ఇట్టి విషయమై పోస్ట్ మెన్ శేఖర్ ను అడుగగా నాకు డబ్బులు కానీ పాస్ బుక్కు లు కానీ ఎవరు ఇవ్వలేరని తెగేసి చెప్పారు.కొంత మంది ఖాతాదారుల వద్దనే ఇలా జరిగితే అధికారులు సమగ్ర విచారణ జరిపితే ఇంకెంత మంది నిధులు గోల్ మాల్ జరిగాయో అయ్యాయో బయట పడే అవకాశాలు ఉన్నాయని భాదితులు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత ఉ



త్సవాలలో భాగంగా గురువారం రోజున గ్రామ దేవతలకు బోనాలు తీశారు. సన్నాయి డప్పు చప్పుళ్ళతో శివసత్తుల , పోతరాజు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్ మాట్లాడుతూ బోనాల ఊరేగింపుకు సహకరించినటువంటి వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రోజున మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో జాతర బండ్లు తిరగడం ప్రారంభమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దిలాల్ పూర్ లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ

- మొదటిసారి తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమన్న గ్రామస్తులు

గజ్వేల్ ప్రజాజ్యోతి మే 15

భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల పంపిణీ గురువారంనాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు గజ్వేల్ మండల దిలాల్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయంలో తలంబ్రాల విశిష్టత వాటి పవిత్రత తెలియజేసి భక్తులందరికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250కిలోల



గోటి తలంబ్రాలు అందించామన్నారు. భక్తికీమెచ్చి తిరిగి 100కిలోల తలంబ్రాలు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోటి తలంబ్రాల్లో పాల్గొన్న వారికి అందిస్తున్నామన్నారు.
తలంబ్రాలు మొదటిసారిగా అందుకోవడం మా అదృష్టం అని ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సంతోష్ రెడ్డి, రాజేశంగుప్త, రఘుపతిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ చారి పాల్గొన్నారు.

# కోహెడ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలంగా మార్చుదాం..

- -డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేద్దాం
- -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల

కోహెడ, మే 15 (ప్రజా జ్యోతి):

కోహెడ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలంగా మార్చుదాం అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని నిర్మల అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంతటా జరుగుతున్న డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కోహెడ మండలంలో కీలక దశలోకి ప్రవేశించింది. కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, భీమదేవరపల్లి, సైదాపూర్ మండలాల్లో విజయవంతంగా కొనసాగిన పోరుయాత్ర ఇప్పుడు కోహెడ మండలంలోని అన్ని గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన కల్పించే దిశగా నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జేఏసీ నాయకులను ఆమె అభినందించారు.మండలంలోని మహిళలు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా ఈ ఉద్యమంలో పాల్గొని, యువతను డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించాల్సిన బాధ్యత ఉందని ఆమె పేర్కొన్నారు. డ్రగ్స్ వలన విద్యార్థులు, యువత శారీరకంగా, మానసికంగా, సామాజికంగా నష్టపోతున్నారని, కొంతమంది చిన్న వయసులోనే ప్రాణాలను కోల్పోతున్నారని



ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్ తో పాటు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్స్ వంటి ఇతర ముప్పులపై గ్రామాల్లో అవగాహన కల్పించే పనిలో జేఏసీ నాయకులు, మహిళా సంఘాలు ముందుండాలని కోరారు. కోహెడ మండలాన్ని డ్రగ్స్ లేని మండలంగా తీర్చిదిద్దడంతో పాటు, తెలంగాణకు ఆదర్శంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతిరెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో దేవేంద్ర, ఎస్సై అభిలాష్, కోహెడ జేఏసీ కన్వీనర్ జగదీష్ చారి, జేఏసీ నాయకురాలు కోడూరి శ్రీదేవి, అక్కన్నపేట జేఏసీ బాధ్యులు వేముల జగదీష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శారద, కార్యదర్శి పద్మ, అడ్వకేట్ మంద రవీందర్, బీఎస్పీ మండల అధ్యక్షులు ఖాతా శ్రీకాంత్, మాజీ సర్పంచ్ దోమ్మాట జగన్ రెడ్డి, బందెల బాలకిషన్, యాదవ సంఘం అధ్యక్షుడు పలుమారు సంతోష్ యాదవ్, ఇతర ప్రజా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి

## బాల్య వివాహాలు చేయవద్దు
## నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమా భార్గవి

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:

పిల్లలతో పాటు తల్లిదండ్రులకు గుడ్ టచ్,బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి తెలిపారు.గురువారం మండలంలోని దొంతి వేణుగోపాల స్వామి జాతరలో మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



బాల్యవివాహాలు,పిల్లలపై లైంగిక దాడి,గుడ్ టచ్,బ్యాడ్ టచ్,బాలికల విద్యపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిడిపిఓ హేమాభార్గవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని అన్నారు.బాల్యవివాహాలు చేయవద్దని బాల్యవివాహాలు చేయడం వల్ల మానసిక,శారీరక ఎదుగుదల లేకపోవడం వల్ల అనర్థాలు జరుగుతాయని తెలిపారు.పిల్లలపై లైంగిక దాడుల ఎక్కువయ్యాయని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ప్రస్తుతం పోటీ పరీక్షలలో బాలికలె పైచేయి సాధిస్తున్నారని,బాలికలను కచ్చితంగా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసుమతి,బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్లు శంకర్,సరిత అంగన్వాడీ టీచర్లు జ్యోతి,హేమలత,ఫహీమున్నీస తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు
- ఏదైనా సంఘటన జరిగితే మహిళలు పోలీసులకు తెలియపరచాలి
- హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ

హుస్నాబాద్, మే 15 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మడద గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు వద్దకు వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ, షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలన్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు.
ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి అన్నారు.
మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.
సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.
అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు, ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలన్నారు.
ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉ




ండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉ ంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దన్నారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉ న్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :
కొండపాక మండలం బందారం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా జరిగింది. బందారం జడ్పి ఉన్నత పాఠశాలలో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు దాదాపు 20 ఏళ్ల అనంతరం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు ఒకచోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనానికి వారికి పాఠాలు బోధించిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జగదేవ్పూర్ ఎంఈఓ మాధవరెడ్డి, గురువులు పెద్ది వైకుంఠం, అమరేందర్ రెడ్డి, నర్సింహులు, శ్రీకాంత్, విజయ, నారాయణ రెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## మోడల్ మున్సిపాలిటీగా బొల్లారం

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి : పారిశ్రామికవాడగా గుర్తింపు పొందిన బొల్లారం మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తీర్చిదిద్దేందుకు నూతన ప్రణాళికలతో ముందడుగు వేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ఐదు సంవత్సరాల్లో ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించగలిగాము. మున్సిపాలిటీగా బొల్లారం ఏర్పడిన నాటి నుంచి అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేశాం," అని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, భవిష్యత్తులోనూ ఇదే తరహాలో ముందుకు సాగుతామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి వాడలో అభివృద్ధి కాంక్షించే దృక్పథంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులతో పాటు స్థానికులు కూడా భారీగా హాజరయ్యారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ విద్యార్థులు



అబ్దుల్లాపూర్ మెట్టు మే15 (ప్రజా జ్యోతి) : హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయ దుందుభి మోగించారు. పదవ తరగతిలో 461 మార్కులతో కంచర్ల అభిషేక్ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా, మరో ఐదుగురు విద్యార్థులు 450 కి పైగా మార్కులు సాధించి శ్రీ చైతన్య విద్యాసంస్థల కీర్తి ప్రతిష్టలను నలుదిశల వ్యాపించేలా చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య హయత్ నగర్ కల్సా బ్రాంచ్ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జె.కిరణ్మయి తో కలసి ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బోధన చేసిన గురువులకు గొప్ప పేరు తీసుకువచ్చారన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉన్న నమ్మకము, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి గురువును మించిన శిష్యునిగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ఉపాధ్యాయులు అందించిన మెరుగైన విద్యా బోధనతో నేడు ఈ ఫలితాలు సాకారం అయ్యాయని, భవిష్యత్తులోనూ ఇంతకంటే మెరుగైన అద్భుత ఫలితాలను సాధించేందుకు తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ కిరణ్మయి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది ముందు వరుసలో నిలబెట్టేలా చేయడమే శ్రీ చైతన్య విద్యాసంస్థల లక్ష్యం అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించి వారికి దిశా నిర్దేశం చేస్తూ ప్రోత్సహించడంతో ఈ ఫలితాలు ఆవిష్కృతమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, ఏవో శేఖర్, డీన్ ఉమాకాంత్, సి బ్యాచ్ ఇన్చార్జి రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్ లక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

– విమానాశ్రయం పేల్చివేస్తాం అంటూ మెయిల్ పంపిన అగంతకులు
– శంషాబాద్ విమానాశ్రయంలో హై అలర్ట్, ముమ్మరంగా తనిఖీలు
– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్‌పోర్ట్ పోలీసులు





రాజేంద్రనగర్, మే 15 (ప్రజా జ్యోతి) : వరుసగా శంషాబాద్ విమానాశ్రయాన్ని పేల్చి వేస్తాం అంటూ మేల్ రావడంతో ఒక్కసారిగా పోలీసులు ఉలిక్కిపడ్డారు. గురువారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పేల్చివేస్తామంటూ గుర్తు తెలియని అగంతకులు శంషాబాద్ విమానాశ్రయ కార్యాలయానికి మేల్ పంపారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఎయిర్పోర్ట్ పోలీసులు, సిఐఎస్ఎఫ్ పోలీసులు విమానాశ్రయంలోని డిపార్చర్,అరైవెల్, పార్కింగ్, రన్వే, ప్రయాణికుల లగేజ్‌తో పాటు తదితర ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్, బాంబుస్కార్డ్‌తో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఎక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానితులు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. వచ్చిన మెయిల్ ఐర్లాండ్ నుండి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. మేయిల్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి




రాజేంద్రనగర్, మే 15 (ప్రజా జ్యోతి) : 20వ తేదీన జరిగే

### మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు 20 న జరిగే దేశ వ్యాపిత సమ్మె వాల్ పోస్టర్ను గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో విడుదల చేసిన మధ్యాహ్నం భోజనం కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్వప్న, జిల్లా అధ్యక్షురాలు అలివేలు, సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని బిజెపి ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైనటువంటి చట్టాలను తెచ్చింది ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారు. 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్ లుగా చేశారు. ఈ నాలుగు కోడులను రద్దు చేయాలని అన్నారు. అదే రకంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వం లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు సరైన సమయంలో అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు అప్పులు చేయకుండా ప్రభుత్వమే వంట సరుకులను ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. ప్రతి మధ్యాహ్న భోజన కార్మికులకు ఈ ఎస్ ఐ పి ఎఫ్ ప్రమాద బీమా తదితర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. లేదంటే మధ్యాహ్నం భోజన కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా పోరాటాలు తప్పని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షులు గణేష్, నాయకులు సుధాకర్, వసంత, నీలమ్మ, వెంకటమ్మ, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



కుత్బుల్లాపూర్ మే 15(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవు తుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిగత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం. డీ అజీమ్, ఎం.డీ ఇమ్రన్, ఆసిఫ్ ఖాన్, శారీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం. డి ఆసిఫ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ గ్రీన్ సిమెంటెక్ సిమెంట్ రంగంలో సస్టైనబిలిటీని ప్రోత్సహిం

### సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 2025లో నికర సున్నా లక్ష్యం




శేరిలింగంపల్లి, మే15 (ప్రజాజ్యోతి): సిమెంట్ రంగంలో సస్టైనబిలిటీ నడిపించే వేదిక అయిన సిఐఐ గ్రీన్ సిమెంటెక్ యొక్క 21వ ఎడిషన్ గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి లో ప్రారంభమైంది. సిమెంట్ తయారీదారుల సంఘం (సిఎంఏ) భాగస్వామ్యంతో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) మే 15 %ఇ% 16 తేదీలలో ఈ వార్షిక సిమెంట్ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారు, ఇండియా. ఈ రంగం యొక్క శక్తి-తీవ్రత స్వభావం,దాని పర్యావరణ ప్రభావాలను గుర్తిస్తూ, సిఐఐ గ్రీన్ సిమెంటెక్ 2025 పరిశ్రమ యొక్క కార్బన్ పాదముద్రను తగ్గించడానికి వినూత్న వ్యూహాలు, కార్యక్రమాలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్" (నికర సున్నా కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో నిర్వహిస్తోన్న గ్రీన్ సిమెంటెక్ 2025 సిమెంట్ పరిశ్రమ నాయకులు, పర్యావరణ పరిరక్షణ నిపుణులు నికర-సున్నా పరివర్తనలో తాజా పరిణామాలను పంచుకోవడానికి, ప్రదర్శించడానికి మరియు చర్చించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందిస్తోంది. ఈ కార్యక్రమం ప్రారంభ సెషన్‌లో, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ (అదానీ గ్రూప్) మేనేజింగ్ డైరెక్టర్ మరియు గ్రీన్ సిమెంట్ 2025, చైర్మన్ శ్రీ అజయ్ కపూర్ మాట్లాడుతూ, "గ్రీన్/ సస్టైనబిలిటీ అంటే వాస్తవానికి పోటీ అని అర్థం. ఇది వృద్ధికి దారితీస్తుంది. ఈ మార్పును నిజంగా స్థిరీకరించటానికి , మనం సిమెంట్‌ను ఉత్పత్తి చేసే, తరలించే , ఆలోచనా విధానం మార్చే భవిష్యత్ సాంకేతికతలను ఏకీకృతం చేయడం కొనసాగించాలి. మనం ముందుకు సాగే మార్గం సవాలుతో కూడుకున్నది, అయినప్పటికీ అవకాశాలతో కూడి ఉంది. , మనం కలిసి ఏమి నిర్మించగలమో దాని గురించి నేను ఎప్పుడూ లేనంతగా ఆశాజనకంగా ఉన్నాను అని అన్నారు. సాగర్ సిమెంట్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పునరుత్పాదక శక్తి, కృత్రిమ మేధస్సు మరియు డిజిటల్ ఆవిష్కరణల మద్దతు తో సిమెంట్ పరిశ్రమలో డీకార్బనైజేషన్‌కు అపారమైన అవకాశం ఉంది అని నొక్కి చెప్పారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబిసి) జాతీయ వైస్-చైర్మన్ శ్రీ శేఖర్ రెడ్డి, భవన నిర్మాణ రంగంలో పర్యావరణ అనుకూల ఎంపికలకు మద్దతు ఇచ్చే సర్టిఫైడ్ గ్రీన్ ఉత్పత్తులు , ప్రోత్సాహకాల లభ్యత పెరగడం ద్వారా గ్రీన్ బిల్డింగ్‌ల సంఖ్య మరింతగా పెరిగిందని చెప్పారు.

## త్వరలో బీజేపీ పట్టణ నూతన కార్యవర్గం

– బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి



పరిగి, మే 15 (ప్రజాజ్యోతి) : బీజేపీ పరిగి పట్టణ కార్యవర్గాన్ని త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండె పల్లి బాలకృష్ణారెడ్డి తెలిపారు. పార్టీలోని రాష్ట్ర నాయకులు, సీనీయర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరి సమన్వయంతో కార్యవర్గం ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సారి మహిళలకు అలాగే యువకులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పాత కొత్త తరం నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిర్ణయించారని, తద్వారా ప్రజా క్షేత్రంలో ప్రజల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మున్సిపల్ సమస్యలను పరిష్కరించే విధంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశ రక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ నరేంద్రమోడి నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా రాజీలేని పాలన చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పరిగి మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని అన్నారు. .


## వైభోవంగా శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణోత్సవం

– భక్తిశ్రద్ధలతో శ్రీ వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం
– భారీగా తరలివచ్చినా భక్తులు



తాండూర్ మే 15 ప్రజాజ్యోతి :వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభోవంగా జరిగాయి. గురువారం ఉదయము వేదమంత్రాల సాక్షిగా ఉమా ఉమా మహేశ్వరుల కళ్యాణ మహోత్సవం కమనీయంగా సాగింది. ఈ కళ్యాణోత్సవంలో విజయ్ కుమార్, విజయలక్ష్మి దంపతులు కాగా, శ్రీనివాస్ రెడ్డి,యశోదా దంపతులు కళ్యాణోత్సవములో పాల్గొన్నారు. వేదమంత్రాలు ప్రత్యేక పూజల మధ్య సాగిన ఈ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు తెల్లవారు జామున ఉదయం7 గంటల 48నిమిషాలకు అగ్ని గుండం ప్రవేశం, స్వామివారి పల్లకి సేవా కార్యక్రమాలు జరిగాయని ఆలయ నిర్వహకులు వెల్లడించారు. స్వామివారి కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి స్వామివారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ జాతర ఉత్సవాలలో ఉపాధ్యాయులు, ప్రముఖ వ్యాపారస్తులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## బాధిత రైతుకు డీవిఆర్ ఆర్థిక సహాయం



చేవెళ్ల మే 15(ప్రజా జ్యోతి) : చేవెళ్ల మున్సిపల్ పామెన గ్రామానికి చెందిన రైతు పట్నం సదానందం... నిన్నటి పిడుగు పాటుకు అతని ఎద్దులు చనిపోవడంతో విషయం తెలుసుకున్న చేవెళ్ల పీఏసిఎస్ డైరెక్టర్ దేవర వెంకట్ రెడ్డి బాధిత రైతుకు ఆర్థిక సహాయంగా రూ 5000 లను పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గోపాల్ ద్వారా అందించారు. అలాగే చేవెళ్ల వాట్సాప్ సోషల్ మీడియా వేదిక ద్వారా కొంతమంది రైతుకు తోచిన సాయం చేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు


కొడంగల్ మే 15 ప్రజా జ్యోతి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు గురువారం జిల్లా పర్యటనలో భాగంగా కొడంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాట్లు చేస్తున్నందున ప్రస్తుతం కొనసాగుతున్న 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మించబడుతున్న





పనులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధింత ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి రోజువారీగా వస్తున్న వివరాలను, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల సంఖ్య పై ప్రధాన కార్యదర్శి వైద్యాధికారులను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి విద్యార్థినీల, సిబ్బంది వివరాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం హరే కృష్ణ సంస్థ ద్వారా పాఠశాలకు అల్పాహార సరఫరా చేస్తున్న కిచెన్ షెడ్ ను ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. ప్రధాన కార్యదర్శి పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య కళాశాల ప్రిన్సి పల్ పద్మ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర ప్రియ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ విజయ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, కోడంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబయ్య గౌడ్, బొమ్రాజపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ మరియు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రూ 5వేల ఆర్థిక సహాయం



తాండూర్ మే 15ప్రజా జ్యోతి : తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మాసన్ పల్లి ఆశమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతురాలు ఆశమ్మ అంత్యక్రియల కోసం ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ 5 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఃఖ సమయంలో ఆ కుటుంబ సభ్యులను పలకరించడం ఎంత ముఖ్యమో వారికి ఆర్థిక సహాయం చేయడం కూడా అంతే ముఖ్యమని భావిస్తున్నానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ పాఠశాల సందర్శించిన మండల విద్యాధికారి




పరిగి, మే 15 (ప్రజాజ్యోతి) : పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల బసిరెడ్డి పల్లి పాఠశాలను గురువారం మండల విద్యాధికారి ఎం గోపాల్ సందర్శించారు. ప్రాథమిక పాఠశాల బసిరెడ్డిపల్లి పాఠశాలలో సమ్మర్ క్యాంప్ (వేసవి తరగతులు) నడపబడుతున్న సందర్భంగా బసిరెడ్డి పల్లి పాఠశాలను మండల విద్యాధికారి సందర్శించి కొన్ని సూచనలు చేయడం జరిగింది. సమ్మర్ క్యాంపు ను విద్యార్థులందరూ ఉపయోగించుకునే విధంగా ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థుల్ని పంపించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కూడా చాలా కొత్త విషయాలు నేర్చుకుంటున్నారని, అలాగే మంచి ఆటపాటలతో, పాఠ్యాంశాల క్విజ్ పోటీలతో చురుకుగా తయారు అయ్యేటట్టు మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఈ సమ్మర్ క్యాంపులో నేర్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులతో మండల విద్యాధికారి ఎం గోపాల్ ముచ్చటిస్తూ పాఠ్యాంశాల విషయ అవగాహన పిల్లల ఎలా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులు అందరూ కూడా మెరుగయ్యే విధంగా తమ విద్యా స్థాయిని పెంచుకునే విధంగా ఈ సమ్మర్ క్యాంపులో ఉపయోగపడుతుందని, మిగతా తల్లిదండ్రులు ఎవరైతే పంప నటువంటి వారు కూడా పాఠశాలకు పంపించి సమ్మర్ క్యాంపును ఉపయోగించుకోవాలని పరిగి మండల విద్యాధికారి కోరారు.

## తోటి విద్యార్థి మృతి చెందడంతో కుటుంబానికి చేయూత



బొంరాస్ పెట్ మే 15 ప్రజాజ్యోతి : బొంరాస్ పెట్ మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ చౌదర్ పల్లి 2008-09 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి బ్యాచ్ నందర్పూర్ పాలేపల్లి విజయ్ కుమార్ గౌడ్ మృతి పట్ల తోటి పూర్వ విద్యార్థులు కలిసి 12000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇలాంటి సంఘటనలు సమాజంలో మానవతను చటుతాయి. ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు స్నేహితులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

సుల్తానాబాద్ మే 15 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహించిన కళ్లేపెల్లి శంకర్ గత కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందగా వారి



కుటుంబానికి సాయం చేయాలనే ధ్రుడా సంకల్పంతో మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ పలువురి దాతల వద్ద విరాళం సేకరించి గురువారం వారి కుటుంబ సభ్యులకు 16 వేల రూపాయలను నగదును అందజేశారు ఈ సందర్భంగా ఎంపీటీసీ మండల రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కళ్లెపెల్లి శంకర్ గత కొన్ని రోజులుగా కిందట అనారోగ్యానికి గురై చనిపోవడం బాధాకరమని నారాయణపూర్ గ్రామ ప్రజలకు తో అన్యోన్యంగా ఉండి గ్రామానికి తన సేవలను నిర్వహించారని వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు అలాగే సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు

## ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 14
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అంకంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



అధికారులతో కలిసి గురువారం రోజున పరిశీలించారు ఇండ్లను వేగవంతంగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఎంపీఓ హరి పు మహమ్మద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరి మొండయ్య ఆకుల చిరంజీవి నాంసాని గోవర్ధన్ కాంచన రవి కాంచన చంద్రయ్య ఆకుల సదయ్య మారుపాక మొండయ్య తదితరులు పాల్గొన్నారు

## కాలిన హమాలీ కార్మికుల గుడిస

### తమ వంతుగా సహాయం అందిస్తా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 14
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో హమాలీ కార్మికులు నిర్మించుకున్న గుడిసె బుధవారం రాత్రి కాలి బూడిదయింది దీనితో హమాలీ కార్మికులు నిలువ నీడ లేక



అల్లాడుతున్నారు సంఘటనను తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం రోజున కాలిన హమాలి గుడిసెను పరిశీలించారు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం తదితరులు ఉన్నారు.

## మలేషియాలో చనిపోయిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,మే15, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన కారం నరసయ్య మలేషియాలో మరణించగా వారి కుటుంబ సభ్యులు గ్రామ నాయకులు విషయాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్



కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే మలేషియాలో ఉద్యోగం చేస్తున్న కల్లెడ గ్రామానికి చెందిన ఘూజంగి రంజిత్ తో ఫోన్లో మాట్లాడి మృతదేహం ఇండియాకు తీసుకురావాల్సిన చర్యల గురించి మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీతో మాట్లాడుతానని అదేవిధంగా మలేషియాలో ఉన్న ఇండియన్ ఎంబసి అధికారులకు సమాచారం అందించి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట నాయకులు ముస్కు నారాయణరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన వర్శిటీలో న్యాయ కళాశాల కు బార్ కౌన్సిల్ అనుమతి రావడం పట్ల బిజెపి శ్రేణుల హర్షం..

### ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం..
### న్యాయ కళాశాల మంజూరు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి...
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.....

కరీంనగర్ బ్యూరో, మే 15, (ప్రజాజ్యోతి):
కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా



అనుమతి రావడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున యూనివర్సిటీ ప్రాంగణం వద్ద ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అర్జున్ మెగ్వాల్, బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూశాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ మంజూరు కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపినందుకు , లా కాలేజీ నీ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేగ్వాల్, బండి సంజయ్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పారు. ప్రధానంగా 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సుకు, ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇది లా విద్యను అభ్యసించే వారి భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనం మేలు చేసే విషయమన్నారు.న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా యువత న్యాయవిద్యను అభ్యసించి సమాజానికి దేశానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని దానికోసం ఈ న్యాయ కళాశాల వర్గం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గతంలో శాతవాహన వర్సిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారని, ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లి, సంబంధిత శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని



కోరుతూ బండి సంజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై శాతవాహన వర్సిటీని వర్చువల్ గా తనిఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిందన్నారు. లా కాలేజీ కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ పట్టు పట్టి సాధించారని, ముఖ్యంగా బండి సంజయ్ కృషికి, వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ శాతవాహన వర్సిటీకి లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు, విద్యా సంవత్సరం(2025-26) నుండి ఎల్.ఎల్.బి కోర్సు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రోగ్రాం అనంతరం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను బిజెపి శ్రేణులందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ చంద్రమౌళి, లీగల్ సెల్ బాధ్యులు కిరణ్ సింగ్,వెన్న ఆనందం, కామారపు విశ్వప్రసాద్, సందూరి భూమి రెడ్డి బండారి శ్రీనివాస్ ,చంద్రపాటి కిరణ్ కుమార్ ,తిరునహరి ప్రవీణ్ కుమార్ ,ఆంజనేయులు, ఎస్ .దత్తాత్రేయ ,కొట్టే వంశీకృష్ణ , చంద్ర ప్రకాష్ రెడ్డి ,ఆనంద భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్, ఏన్నం ప్రకాష్, దూలం కళ్యాణ్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, పొన్నాల రాము, అడిచర్ల రాజు, మామిడి చైతన్య, బండారి గాయత్రీ దేవి , మల్లేశం, వాసు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లలకు విజయవంతంగా విద్యా బోధన

### వారిని చదువు వైపు దృష్టి మళ్లించాం
### విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, మే 15, (ప్రజాజ్యోతి):
జిల్లాలోని సుమారు 500 మంది వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక పాఠశాలల్లో విజయవంతంగా




విద్యాబోధన పూర్తి చేయనున్నామని, కార్మికుల పిల్లలందరినీ చదువు వైపు ఆకర్షించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వలస కార్మికుల పిల్లలు, ఉపాధ్యాయులు, యజమానులతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు చదువుకు దగ్గర అవ్వాలనే ఉద్దేశంతో ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన చేయాలని నిర్ణయించామని అన్నారు. ఎంపిక చేసిన 16 పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా గత ఫిబ్రవరి మొదటి వారం నుండి బోధిస్తున్నామని అన్నారు. ఇటుక బట్టి యజమానుల సహకారంతో వీరికి కావలసిన రవాణా సదుపాయం ఏర్పాటు చేశామని, యూనిఫామ్ అందించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించి అవసరమైన వ్యాక్సిన్ ఇప్పించామని అన్నారు. డెంటిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయించామని చెప్పారు. ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం ఒరిస్సా నుండి పుస్తకాలు తెప్పించి ఇచ్చామని అన్నారు. బ్యాగు స్టేషనరీ, పుస్తకాలు అందజేశామని తెలిపారు. పౌష్టికాహారంతో కూడిన భోజనం అందజేశామని అన్నారు. స్వీయ రక్షణ శిక్షణ కూడా ఇచ్చామని తెలిపారు.వృత్తి నిబద్ధత, అంకితభావంతో ఉపాధ్యాయులు వీరికి చక్కని విద్యా బోధన అందించారని అన్నారు. అందువల్ల పిల్లలకు పాఠశాల పట్ల, విద్య పట్ల ఇష్టం పెరిగిందని తెలిపారు. వీరు భవిష్యత్తులో వారి రాష్ట్రాలకు వెళ్లిన తర్వాత కూడా చదువుపై దృష్టి ఉంచే అవకాశం ఉందని అన్నారు. ఇక్కడ కొద్దికాలంలోనే వారు చక్కటి విద్యను అభ్యసించారని, పూర్తిస్థాయిలో, పూర్తి విద్యా సంవత్సరం చదువు కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. యజమానులు, తల్లిదండ్రులు ఈ దిశగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈనెల 24 వరకు తరగతులు ఈ పిల్లలకు కొనసాగుతాయని, చివరి పరీక్ష నిర్వహించి ప్రగతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.
అనంతరం యజమానులకు సర్టిఫికెట్ అందజేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు. వలస కార్మికుల పాఠశాల పిల్లల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు, ఇటుక బట్టి యజమానుల సంఘం అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.
జింకల పార్క్ సందర్శన
వలస కార్మికుల పిల్లలతో నిర్వహించిన సమావేశం అనంతరం వారిని విద్యా శాఖ అధికారులు జింకల పార్కు, ఉజ్వల పార్క్ సందర్శనకు తీసుకెళ్లారు. పిల్లలు ఉత్సాహంతో పార్కులో ఉల్లాసంగా గడిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.

- ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి
- నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాము
- అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు

మల్లాపూర్ మే 15,ప్రజాజ్యోతి:
ఇటీవల మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించడం



బాధాకరం అని మండలానికి చెందిన అఖిలభారత మహాసభ మండల యాదవ సభ్యులు అన్నారు.గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. వారికి ఆర్థికంగా అండగా ఉంటామని అదేవిధంగా ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధనరేకుల సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్,కార్యవర్గ సభ్యులు బండారి వెంకటేష్, మండల అధ్యక్షుడు సంగ గంగారాజం, జిల్లా యూత్ అధ్యక్షులు రేబ్బటి రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి మహేష్, మామిడి తిరుపతి, రాజలింగం, మాదం రాజేందర్, రాజు గణేష్,అంజయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా చేస్తేనే గుర్తింపు వస్తుంది

జగిత్యాల టౌన్,మే15,(ప్రజాజ్యోతి)
సామాజిక సేవా విభాగంలో కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డును ఏప్రిల్



27న మహారాష్ట్ర నాసిక్ లో యూనివర్సిటీ అధికారులు అందించగా శుక్రవారం ఉదయం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ని పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా గుర్తింపు లభిస్తుందన్నారు కాయితి శంకర్ కు సేవా విభాగంలో డాక్టరేట్ అవార్డు రావడం గర్వకారణమని కొనియాడారు.

## సుందరగిరిలో ఘనంగా శకటోత్సవ వేడుకలు...

### 16న ఉదయం నుండి రథోత్సవం..
### సీఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించిన పోలీసులు...

చిగురుమామిడి మే 15(ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం




శకటోత్సవం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడ్లబండ్లను,ట్రాక్టర్లను,ద్విచక్ర వాహనాలతోపాటు భక్తులు తమ వాహనాలను పూల మాలలతో అందంగా అలంకరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ పలు ప్రదక్షిణలు చేశారు. ఈనెల 16న శుక్రవారం ఉదయం 4గంటల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని అర్చకులు శేషం నరసింహచార్యులు తెలిపారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు.రథోత్సవం సందర్భంగా ఉదయం స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొనన్నం ప్రభాకర్ వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఆలయం వద్ద వాహనాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద ట్రాఫిక్ తో భక్తులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సందబోయిన శ్రీనివాస్ యాదవ్, ట్రైని ఎస్సై జగదీశ్వర్ తమ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, మే 15,( ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలో గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ లో అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 8 లక్షల



తో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ డిఈ నాగేశ్వర్ ఏఈ శరన్ నాయకులు బాలే శంకర్ ఆనంద్ రావు పంబాల రామ్ కుమార్ ముస్కు నారాయణ రెడ్డి డిష్ జగన్ చేట్పల్లి సుధాకర్ కోలగని సత్యం కూతురు రాజేష్ దుమాల రాజ్ కుమార్ బోడ్ల జగదీష్ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి రామకృష్ణ కి స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన



ఆయన తనయుడు నందమూరి రామకృష్ణ కి ఖమ్మం కెఎల్సి లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు,కేతినేని హరీష్, గుత్త సీతయ్య,వడ్డె%శీ% విజయ్, మందడపు సుధాకర్,గుండె పిన్ని నాగేశ్వరరావు, నల్లమల్ల రంజిత్,డివిఎస్ నారాయణ తదితరులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.

## శుక్రవారం ఆర్టీసీలో డయల్ యువర్ డిఎం

సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి):



సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో శుక్రవారం డిపో మేనేజర్ యు.రాజలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు, సాయంత్రం 04:00 గంటల నుంచి5:00 గంటల వరకు డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి ఆర్టీసీ పరిధిలో గల ఫిర్యాదులు, సూచనలను ఈ నెంబర్ కు 9959 225962 తెలియజేయాలని సూచించారు. ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి,సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి, ఆర్టీసీ కి సహకరించాలని కోరినారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో వారి స్వగృహాము లో గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని, నియోజకవర్గంలోని సమస్యలపై ఆయనకు విన్నవించి,సూచనలు, సలహాలు స్వీకరించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే మట్టా పరామర్శలు

సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివ వేణు వారి మాతృమూర్తి శివాలక్ష్మి తాయారమ్మ మృతిచెందగా, అదే గ్రామానికి చెందిన మన్నెన్ని రాఘవయ్య ఇటీవల మృతి చెందినారు. ఆయన దిశ దినకర్మ గురువారం కావడంతో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేసినారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, దొడ్డ శ్రీను, తోట సుజలా రాణి, బుక్కా కృష్ణవేణి, మలిరెడ్డి మురళి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు దోకుపర్తి ఆహ్వానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు దోకుపర్తి సుబ్బారావు కలిసి ఈనెల 23వతేదీన జరిగే తన కూతురు పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు.సుబ్బారావు–గోపీలక్ష్మీ దంపతుల ఏకైక కూతురు లోహిత పెళ్లి హైదరాబాద్ రాంపర్తి వాస్తవ్యులు పబ్బ బాలశేఖర్–ప్రసన్న దంపతుల ఏకైక కుమారుడు మణిదీప్ తో ఈనెల 23వతేదీ రాత్రి 9:27గంటలకు ఖమ్మంలోని గాంధీచౌక్ వాసవి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరుగుతుంది.ఈ సందర్భంగా సుబ్బారావు తన బంధువులు సముద్రాల సత్యనారాయణ,మూర్తిలతో పాటు గురువారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజును కలిసి శుభలేఖను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.



# కూసుమంచి వజ్రా ఆసుపత్రికి అరుదైన గౌరవం

### మంత్రి సీతక్క చేతుల మీదుగా విస్సా హెల్త్ ఎక్స్ అవార్డు పొందిన వజ్ర హాస్పిటల్

కూసుమంచి మే 15 ప్రజా జ్యోతి:
ప్రజలకు సేవ చేయడంలో ముందుండే ఇంటూరి నాగరాజు చౌదరికి చెందిన స్వంత ఆసుపత్రికి అరుదైన గుర్తింపు లభించింది. ఆసుపత్రి పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుండటంతో ప్రభుత్వం నుంచి గుర్తింపు లభించింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డును పొందారు.. వారి నుంచి ప్రశంసలు అందుకున్నారు. పూర్తి వివరాల్లోకి తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించిన కేటగిరిలో కూసుమంచి వజ్ర ఆసుపత్రికి




విస్సా హెల్త్ ఎక్స్ అవార్డ్ 2025 అందించింది. వజ్ర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఇంటూరి నాగరాజు చౌదరి




ఆ అవార్డును అందుకున్నారు. పంచాయతీరాజ్ %డ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమం శాఖల మంత్రి సీతక్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విస్సా హెల్త్ ఎక్స్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ పేద ప్రజలకు తక్కువ ఖర్చులో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు ఈ అవార్డు అందించినట్లు నాగరాజు చౌదరి వెల్లడించారు. అత్యంత విశ్వసనీయమైన ప్రతిష్టాత్మకమైన హెల్త్‌కేర్ ఎక్స్ అవార్డును వివిధ విభాగాల్లో హైదరాబాద్ జేఆర్సి కన్వెన్షన్ హాల్లో అందించినట్లు వెల్లడించారు. అవార్డు గెలుచుకున్న వజ్ర ఆసుపత్రి మరింత విశ్వాసం ప్రామాణికతను అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. లోతైన పరిశోధన, సర్వే ప్రక్రియ నాణ్యత, అనుభవం, అర్హతలు, కస్టమర్ అభిప్రాయం మొదలైన పరిమితులపై వివిధ విభాగాల్లో విజేతలను ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్లలో తమ ఆసుపత్రి ఈ అవార్డు దక్కించుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వజ్రా ఆసుపత్రికి అవార్డు రావడంతో ఆ ఆసుపత్రి బాధ్యులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. మండల ప్రజలు అభినందనలు తెలిపారు. వజ్రా ఆసుపత్రికి కూసుమంచి జర్నలిస్ట్ కమిటీ తరుపున అభినందనలు తెలిపారు.

## మే 20 సార్వత్రిక సమ్మెకు టియుసిఐ పిలుపు

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:
స్థానిక మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమేలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఖమ్మం నగర కమిటీ సమావేశం




కామ్రేడ్ ములకలపల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన గురువారం ఖమ్మం రామనరసయ్య విజ్ఞాన్ కేంద్రంలో జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా (టి యు సి ఐ )ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొనిమాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కరోనా కాలంలో నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను భవిష్యత్తులో అమలు కాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా లేబర్ కోడ్ల ను తీసుకురావడం జరిగింది. ఈ కోడ్లు అమలు అయితే భారతదేశ కార్మిక వర్గానికి ఉరి తాళ్ళు గా మారే ప్రమాదం ఉంది. నాలుగు లేబర్ కోడ్ లను కార్మిక వర్గం మొత్తం కూడా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. లేబర్ కోడ్ లు రద్దుయ్యేంతవరకు కార్మిక లోకం మొత్తం కూడా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, విద్యార్థి యువజన వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ పని గంటల పెంచి కార్మికుల శ్రమను దోపిడీ చేసి పెట్టుబడుదారి వర్గానికి కట్టబెట్టి విధానాలు అనుసరిస్తున్నారని దినికి వ్యతిరేకంగా కార్యవర్గం పోరాటా నిర్వహించాలని దేశవ్యాప్తంగా మే 20న జరుగు సార్వత్రిక సమ్మెలో సంఘటిత సంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి కార్మిక వర్గం పాల్గొనాలని వారు కార్మిక వర్గానికి ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నాయకులు బొమ్మకంటి రమేష్, బజారు, బానోతు రవి, శ్రీను, శ్రీకాంత్, సిల్వరాజు ,చందరావు, వెంకన్న,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శలు

సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో గల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు వారి మాతృమూర్తి శివాలక్ష్మి తాయారమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందినారు. అదే గ్రామానికి చెందిన మన్నెన్ని రాఘవయ్య ఇటీవల మృతి చెందినారు. ఆయన దశదినకర్మ గురువారం ఏర్పాటు చేయడంతో, ఈ



కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హాజరైనారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, వేంపాటి లక్ష్మీనారాయణ, పాకలపాటి శ్రీనివాసరావు, వెల్ది జగన్ మోహన్ రావు, గ్రామస్తులు,తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్**

**ప్రతి గ్రామంలో మరో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలి**

**కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డు లలో ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలి**

**ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను,



కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉ ండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ రాక.. బడుగు, బలహీన వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరండి
### జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి

భద్రాచలం, మే 15, ప్రజాజ్యోతి :
జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, తెలంగాణ నిప్పు కణిక, ఎం ఎల్ సి డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొననున్నారని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి తెలిపారు. కావున ఈ సదస్సుకు వేలాదిగా బడుగు, బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మే 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, పలు ప్రజా, కుల సంఘాలు, సంయుక్తంగా భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గురువారం రాజ్యాంగ పరిరక్షణ సదస్సుని పురస్కరించుకొని జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి 77 సంవత్సరాలైనా 140 కోట్ల మందిని ఏకం చేస్తూనే ఉందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పాలనా వ్యవస్థలను నేటికీ చెక్కుచెదరకుండా కాపాడుతుందని ఆయన అన్నారు. అలాగే భారత రాజ్యాంగం ఇంత గొప్పగా ఉందంటే అది కేవలం అంబేద్కర్ జ్ఞాన శీలత, దీర్ఘ దృష్టి అనే విషయం గుర్తుంచుకోవాలని, అటువంటి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుయుక్తులను తిప్పి కొట్టడానికి సమాజం ఏకం కావాలనే లక్ష్యంతో ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా ఎమ్మెల్యేలు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పలువురు రాష్ట్ర నాయకులు, పలు సంఘాలకు చెందిన నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, మహిళా జిల్లా కార్యదర్శి మద్దేటి జయ,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, ఐటీసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొంగూరు శ్యామ్, నాయకులు కార్లపూడి సుందర్ పాల్, పప్పుల జయ, బొజ్జ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు

కొడంగల్ మే 15 ప్రజా జ్యోతి న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు గురువారం జిల్లా పర్యటనలో భాగంగా కొడంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాట్లు చేస్తున్నందున ప్రస్తుతం కొనసాగుతున్న 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా సామర్థ్యాన్ని





పెంచుతూ నిర్మించబడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధింత ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి రోజువారీగా వస్తున్న వివరాలను, ఆస్పత్రిలో నిర్వహిస్తున్న ప్రసవాల సంఖ్య పై ప్రధాన కార్యదర్శి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి విద్యార్థినీల, సిబ్బంది వివరాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం హరే కృష్ణ సంస్థ ద్వారా పాఠశాలకు అల్పాహార సరఫరా చేస్తున్న కిచెన్ షెడ్ ను ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. ప్రధాన కార్యదర్శి పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ పద్మ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరీ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్ర ప్రియ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసిల్దార్ విజయ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , కోడంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబయ్య గౌడ్ , బొమ్రాజపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ మరియు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు?

మొదటిపేజీ తరువాయి..

గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి



ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా?గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా?ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు.

కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

# సిసిఐ కంపెనీపై లోకయుక్త సీరియస్

### -లోకయుక్త అడిషనల్ ఎస్పీ ఇస్మాయిల్ -అడిషనల్ కమిషనర్ బృందం పరిశీలన -హర్షం వ్యక్తం చేసిన రైతులు

తాండూర్ మే 15 ప్రజా జ్యోతి :-



తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాగారంపై కరన్ కోట్, ఓగిపూర్, గుంతా బాస్ పల్లి గ్రామాలకు చెందిన రైతులతో కరన్ కోట్ మాజీ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్ 2010వ సంవత్సరంలో పంట దిగుబడి తగ్గిపోయి తీవ్ర స్థాయిలో పంట నష్టపోతున్నామని హైదరాబాద్లోని పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డును ఆశ్రయించారు. ఇట్టి విషయంపై సీరియస్గా తీసుకున్న రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డ్ సిసిఐ సిమెంట్ కర్మాగారానికి సమీపంలో ఉన్న గ్రామాలకు చెందిన రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం జిల్లా కలెక్టర్కు కు నివేదిక పంపించినట్లు చెప్పారు. అప్పట్లో రైతులకు ఏమాత్రం పరిష్కారం లభించకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా పంట నష్టపోతున్నామని



కంపెనీ ద్వారా వెలబడుతున్న డస్ట్ దుమ్ము వలన దిగుబడి కూడా సరిగా రావడం లేదని 2015వ సంవత్సరంలో 24 మంది రైతులతో కలిసి తయారు చేసిన నివేదికతో లోకయుక్తను ఆశ్రయించినట్లు కరన్ కోట్ మాజీ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్ చెప్పారు. అట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకున్న లోకయుక్త అడిషనల్ ఎస్పీ ఇస్మాయిల్, అడిషనల్ కమిషనర్ వెంకట్రావు బృందం గురువారం రోజు సిసిఐ సిమెంట్ కంపెనీ పరిసర ప్రాంతాలలో పర్యటించారని చెప్పారు. పంట పొలాల వద్ద పేరుకుపోయిన సిమెంటు, దుమ్ము,ను నేరుగా పరిశీలించిన లోకయుక్త అధికారులు వాటి వివరాలను సేకరించి నివేదికను రూపొందిస్తామని వివరించినట్లు చెప్పారు. ఇప్పటికైనా రైతులకు న్యాయం జరుగుతుందని అక్కడి



రైతులు ఆశభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పోలీసులు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు, కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## న్యాచురల్ ఫార్మింగ్ వైపు రైతులను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### తక్కువ పెట్టుబడితో మంచి పోషక విలువలతో కూడిన పంట సాగుకు చర్యలు

### న్యాచురల్ ఫార్మింగ్ రైతులకు ప్రత్యేకంగా ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు

### న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

స్థానిక జిల్లాలో న్యాచురల్ ఫార్మింగ్ వైపు



రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యాచురల్ ఫార్మింగ్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.న్యాచురల్ ఫార్మింగ్ క్రింద చేపట్టిన కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాచురల్ ఫార్మింగ్ పై వ్యవసాయ క్లస్టర్ వారీగా చేపట్టిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం న్యాచురల్ గా చేసే వ్యవసాయం ద్వారా వచ్చే పంటలో పోషక విలువలు అధికంగా ఉండేవని, నేడు ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతుకు పెట్టుబడి పెరగడంతో పాటు వచ్చే పంట దిగుబడిలో నాణ్యత ఉండటం లేదని, న్యాచురల్ ఫార్మింగ్ పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.మన పూర్వీకులు తిన్న ఆహారంలో ఉన్న పోషక విలువలలో నేడు మనకు కనీసం 20 శాతం మించి ఉండటం లేదని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ పై విస్తృత ప్రచారం కల్పించి, దీనికి ఆసక్తి కనబరిచిన రైతుల పొలాల దగ్గర ఫీల్డ్ సాయిల్ టెస్టింగ్ చేసే యంత్రాలు తెప్పించుకొని సాయిల్ ప్రొఫైల్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.పొలాలలో ఉన్న లోపాలను పరిశీలించి న్యాచురల్ గా అధిగమించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టాలని గుర్తించి రైతులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. రైతులు న్యాచురల్ పద్ధతులను పాటిస్తున్నార లేద వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించాలని అన్నారు. రైతులతో ఎప్పటికప్పుడు సంప్రదించేందుకు గ్రామాలలో ఇద్దరు రైతు మిత్రలను వారం రోజులలో ఎంపిక చేసుకోవాలని అన్నారు. ఒక క్లస్టర్ లో ఒక క్రాప్, రైతులను వ్యవసాయ విస్తరణ అధికారి ఎంపిక చేసుకొని అక్కడ న్యాచురల్ ఫార్మింగ్ జరిగేలా చూడాలని, 6 నెలల తర్వాత పండిన పంటకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దగ్గర ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పండించిన పంటలు అమ్ముకునేందుకు కూడా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆర్గానిక్ మార్కెట్ వద్ద కేవలం ఆర్గానిక్, న్యాచురల్ పద్ధతులలో పండిన పంటలు మాత్రమే అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందని, ముందుగా పంట పొలాల దగ్గర పరీక్షలు నిర్వహించి, న్యాచురల్ పద్ధతిలో సాగు జరిగిందని ధృవీకరించిన తర్వాతే మార్కెట్ లో అవకాశం కల్పిస్తామని అన్నారు.మనం న్యాచురల్ ఫార్మింగ్ చేసిన తర్వాత సాయిల్ టెస్టింగ్ చేసి ఎటువంటి మార్పులు వచ్చాయో పరిశీలించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ చేసే దగ్గర రెగ్యులర్ గా సాయిల్ టెస్టింగ్ చేస్తామని, రెగ్యులర్ గా సాయిల్ ప్రొఫైల్ పెరగాలని, పెట్టుబడి తగ్గి, పంట దిగుబడి పెరగాలని అన్నారు.న్యాచురల్ ఫార్మింగ్ ద్వారా పంటలు పండించే రైతుల



పద్ధతులను గ్రామాలలో ఇతర రైతులకు చూపించాలని అన్నారు. న్యాచురల్ ఫార్మింగ్ కు డిమాండ్ వచ్చిన తర్వాత గ్రామాల వారీగా కూడా మనం ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని అన్నారు. ఆర్గానిక్ పద్ధతుల్లో సాగుచేసిన పంటలను తినడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుందని దీని పట్ల ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

న్యాచురల్ పద్ధతుల్లో సాగు చేసే రైతులకు అవసరమైన పశువుల మల విసర్జనలు, ఇతర ఇన్ పుట్ పరికరాలను అందేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు.ఆర్గానిక్ ఫార్మర్ రామిరెడ్డి మాట్లాడుతూ,25 సంవత్సరాల నుంచి వర్మి కంపోస్ట్ తయారు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆర్గానిక్ మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులు న్యాచురల్ ఫార్మింగ్ వైపు పెద్ద ఎత్తున ముందుకు వచ్చే ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులకు న్యాచురల్ ఫార్మింగ్ చేసేందుకు వీలుగా ఇన్ పుట్ యూనిట్లను అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### హుస్నాబాద్, సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్

మొదటిపేజీ తరువాయి..

ఉందనన్నారు. దీనిపై రాజకీయం చేయడం తగదని బండి హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి సహకరించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసిరావాలని కోరుతున్నామన్నారు.

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు

మొదటిపేజీ తరువాయి..

రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుంది

- నిధుల మంజూరులో రాష్ట్ర మంత్రులు సంపూర్ణాంగా సహకరిస్తున్నారు
- నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా
- కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధి సత్తా ఏంటో రాష్ట్ర ప్రజలు గుర్తించారు
- అభివృద్ధి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే అధికారులదే బాధ్యత
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మున్సిపాలిటీలో రూ: 3కోట్ల 20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొత్తగూడెం కలెక్టరేట్, మే 15, ప్రజా జ్యోతి : ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు, వెంగళరావు నగర్ కాలనీ, రాహుల్ గాంధీనగర్, హమాలి కాలనీ, వనమా కాలనీ, వికలాంగుల కాలనీ, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, కాంట్రాక్టర్స్ కాలనీ, మార్కెట్ ఏరియా, టీచర్స్ కాలనీ, బొడ్డుగూడెం, పాత పాల్వంచ ప్రాంతాలలో రూ 3కోట్ల 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, వారి సహకారంతోనే నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి






పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ %ఎ% సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల ఏ డి ఈ భగీరథ ఏడి, పట్టణ మండ ఆర్ ఐ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా?

### సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా మండిపడ్డ మంత్రి సీతక్క

ములుగు,మే15(ప్రజాజ్యోతి): మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్స్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967